ప్రముఖ మాస పత్రిక
భారతి
ప్రతినెల తప్పక చదవండి

PUBLISHED SIMULTANEOUSLY FROM MADRAS & VIJAYAWADA

ఆంధ్రపత్రిక

మదరాసు
మంగళవారం
7—8—'73

THE ANDHRA PATRIKA
Regd. No. 1118

FOUNDER: DESODHARAKA K.NAGESWARA RAO

సంపుటం: 60
సంచిక: 126
పుటలు 4 వెల: 16 పైసలు
(విమానంద్వారా 21 పైసలు)

ఆంధ్ర సచిత్ర వారపత్రిక
ప్రతి శుక్రవారం
క్రొత్త సీరియల్‌తో, వ్యంగ్య చిత్రాలతో
తాజా సినీ వార్తలతో వెలువడుచున్నది
తప్పక చదవండి

విజయవాడ సూపర్ బజార్‌పై ఆహార ఆందోళకుల దాడి: వేల రూపాయల సరుకు ధ్వంసం, దోపిడి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విజయవాడ, ఆగస్టు 6: కిలో రూపాయికి బియ్యం అమ్మించాలనీ, నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించాలనీ, కమ్యూనిస్టు పార్టీ ప్రారంభించిన ఉద్యమం నేడు నిజయవాడలోని ప్రజాసంస్థ అయిన సూపర్ బజార్ ధ్వంసానికి, సరుకులను దోచుకోడానికి దారి తీసింది.

ఇందుమూలంగా పోయిన సరుకువిలువ కొన్ని వేల రూపాయల్లో వుంటుందని అంటున్నారు.

ఇలాంటి పట్టపగలు దోపిడీలు నేడు రెండు మూడు జరిగాయి. ఏలూరు కాల్వ వంతెన మీద పాత అక్కుర్ల బియ్యపు బస్తాలు వున్న ఒక పెద్ద లారీ బండిని కొందరు అటకాయించి నిముషాలలోనే సరుకు ఎత్తుకు పోయారు.

సూపర్‌బజార్ డిపోలలో కూడా బియ్యాన్ని కిలో రూపాయికే అమ్మించాలని పి. పి. ఐ. కార్యకర్తలు ఆందోళన చేస్తున్న సంగతి విదితమే. అయితే సూపర్ బజార్ల అధికారులు ప్రభుత్వ ఉత్తరువుల మేరకు కిలో బియ్యం రు. 1—17 లకు అమ్ముతున్నారు. ఇవాళ్టి దాడి, లూట్ చాలా పక్కదృష్టితో ముందు చేసుకున్న పథకం ప్రకారం జరిగినట్లు కనిపిస్తోందని ప్రత్యక్ష సాక్షులు, సూపర్‌బజార్ నిర్వాహకులు చెపుతున్నారు.

ఉదయం సుమారు వందమంది ప్రదర్శకులు సూపర్‌బజార్‌లోని చౌక ధర బియ్యం డిపో దగ్గరకు వచ్చి కిలో రూపాయకే బియ్యం అమ్మించాలని నినాదాలు చేశారు. అక్కడ వున్న కొద్ది మంది కేంద్ర రిజర్వు పోలీసులు వారిని అయటుకు గెంటివేయటానికి ప్రయత్నించినప్పుడు, ఆ ప్రదర్శకులు వారిపై రాళ్లు విసిరారు. ఒక కేంద్ర రిజర్వు పోలీసుకు తలపై బలమైన గాయం తగలడంతో, అతని అనుచరులు క్షతగాత్రుని ప్రక్కకు వచ్చారు. ఇది చూచిన ప్రదర్శకులు, సూపర్ బజార్ అద్దాల కిటికీల మీద రాళ్లు, సోడా బుడ్లు విసరటం ప్రారంభించారు. అదే సమయంలో ప్రతి కౌంటర్ వద్ద నుండి మంచి చొప్పునవున్న జిట్కు కూడా విధ్వంసకాండ ప్రారంభించారు. నిముషాల మీద అంతా గందరగోళంగా తయారైంది. అని అధికారులు చెప్పారు. అద్దాలు బద్దలుకావటం తోటే ఎవరికి అందిన వస్తువులు వారు పుచ్చుకొని పారిపోయారని వారు తెలిపారు. ముఖ్యంగా పచారీ సరుకులు, ఫ్యాన్సీ వస్తువులు, సీలు సామాగ్రి, పండ్లరసాలు, కాఫీ పొడి మొదలైనవి భారీఎత్తున లూట్ చేయబడ్డాయి.

సూపర్‌బజార్ సిబ్బంది, షట్టర్లు మూసివేయడానికి ప్రయత్నించారు కాని మూకలు రాళ్లు, సోడాబుడ్లు విసరటంలో వారి ప్రయత్నం ఫలించ లేదు. సూపర్‌బజార్ లోపల, బయట ఆఫరుకు బందర్ రోడ్డుకూడా గాజు పెంకులతో నిండిపోయి నానాభీభత్సంగా వుంది. పండ్లరసాల సీసాలు బద్దలై పానీయాలు కాలువలు కట్టాయి.

బయటవారు చర్య ప్రారంభింపగానే కౌంటర్ల దగ్గర చేరివున్నజట్కు కౌంటర్లు తూండగా కొంతమంది ఆ బండిని ఆపి, బస్తాలు దించివేసి, సరుకుదోచుకున్నారు. అందరూ చూస్తూవుండగానే పట్టపగలు నడిరోడ్డు మీద యీ సంఘటన జరిగింది. ఏలూరు కాలువ వంతెన, దాని పరిసరాలలో మూకలు ఎత్తుకొని పోతూండగా కారిపోయిన బియ్యం కనిపించాయి.

సంఘటన జరిగిన పది నిముషాలకు పోలీసులు నాలుగు లారీలలో అక్కడకు చేరుకున్నారు.

బియ్యం బండి దోపిడీ

ఉదయం 11—30 ప్రాంతంలో పాత అక్కుర్లు బియ్యం బస్తాలతో ఒక పెద్ద లారీ ఎండి. ఏలూరుకాల్వ వంతెన మీదుగా వెడుతుండగా కొంతమంది ఆ బండిని ఆపి, బస్తాలు దించివేసి, సరుకుదోచుకున్నారు. అందరూ చూస్తూవుండగానే పట్టపగలు నడిరోడ్డు మీద యీ సంఘటన జరిగింది. ఏలూరు కాలువ వంతెన, దాని పరిసరాలలో మూకలు ఎత్తుకొని పోతూండగా కారిపోయిన బియ్యం కనిపించాయి.

సంఘటన జరిగిన పది నిముషాలకు పోలీసులు నాలుగు లారీలలో అక్కడకు చేరుకున్నారు.

మదరాసు నగర వార్తలు

సెంట్రల్ ఎక్సైజు, కస్టమ్స్ అధికారులు నిన్న జార్జిటవున్‌లోని 'బర్మా బజార్'లోగల 130 దుకాణాలపై దాడి చేసి, విదేశాలనుండి దొంగచాటుగా తీసుకొని రాబడిన ట్రాన్సిస్టర్ రేడియోలు, వస్త్రాలు, అలంకరణ సామగ్రులు మున్నగువానిని పట్టుకున్నారు. వీటి విలువ రు. 60 వేలు అని అంచనా చేయబడింది.

ఈ దుకాణాలలోని వస్తువులలో అత్యధిక భాగం భారత్‌లో తయారైనవేనని, అమెరికా, జపాన్, ఇంగ్లండ్ మున్నగు దేశాలలో తయారైనట్లు చూపే ముద్రలు మాత్రం వీటిపై ముద్రించబడ్డాయనీ కస్టమ్స్ అధికారులు వెల్లడించారు.

* * *

తమిళనాడు టూరిజం అభివృద్ధి కార్పొరేషన్‌వారు ప్రభుత్వోద్యోగులు, బ్యాంకు ఉద్యోగులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, రిజిస్టర్డ్ రిక్రియేషన్ క్లబ్ సభ్యులకు యాత్ర పార్టీలలో 10శాతం తగ్గించటానికి నిర్ణయించారు. కనీసం 10 మంది కలిసి సీట్లు రిజర్వు చేసుకోవాలి. తమ తమ సంస్థల అధినేతలనుండి గుర్తింపు పత్రాలను కూడ వీరు దాఖలు చేయవలసి వుంటుంది.

* * *

జూలై 5 న పనినుంచి తొలగించబడిన ఇండియన్ ఎయిర్‌లైన్స్ స్థానిక డివ్యూటీ ఆపరేటింగ్ మేనేజర్ కాప్టెన్ పి. ఎన్. హరిహరన్‌కు తిరిగి ఉద్యోగాన్ని ఇస్తున్నట్లు ఎయిర్ లైన్స్ చైర్మన్ ఎయిర్ మార్షల్ పి. సి. లాల్ తెలియచేశారు.

* * *

మద్రాస్‌లో కొత్త లైట్‌హౌస్ నిర్మాణం ప్రారంభమైందని పబ్లిక్ వర్క్స్‌మంత్రి శ్రీ పి. ఉమాపతి నిన్న అసెంబ్లీలో చెప్పారు. ఇందుకోసం ప్రతి కౌంటర్ వద్ద నుండి మంచి చొప్పునవున్న జిట్కు కూడా విధ్వంసకాండ ప్రారంభించారు. నిముషాల మీద అంతా గందరగోళంగా తయారైంది. అని అధికారులు చెప్పారు. అద్దాలు బద్దలుకావటం తోటే ఎవరికి అందిన వస్తువులు వారు పుచ్చుకొని పారిపోయారని వారు తెలిపారు. ముఖ్యంగా పచారీ సరుకులు, ఫ్యాన్సీ వస్తువులు, సీలు సామాగ్రి, పండ్లరసాలు, కాఫీ పొడి మొదలైనవి భారీఎత్తున లూట్ చేయబడ్డాయి.

సూపర్‌బజార్ సిబ్బంది, షట్టర్లు మూసివేయడానికి ప్రయత్నించారు కాని మూకలు రాళ్లు, సోడాబుడ్లు విసరటంలో వారి ప్రయత్నం ఫలించ లేదు. సూపర్‌బజార్ లోపల, బయట ఆఫరుకు బందర్ రోడ్డుకూడా గాజు పెంకులతో నిండిపోయి నానాభీభత్సంగా వుంది. పండ్లరసాల సీసాలు బద్దలై పానీయాలు కాలువలు కట్టాయి.

బయటవారు చర్య ప్రారంభింపగానే కౌంటర్ల దగ్గర చేరివున్నజట్కు కౌంటర్లు తూండగా కొంతమంది ఆ బండిని ఆపి, బస్తాలు దించివేసి, సరుకుదోచుకున్నారు. అందరూ చూస్తూవుండగానే పట్టపగలు నడిరోడ్డు మీద యీ సంఘటన జరిగింది. ఏలూరు కాలువ వంతెన, దాని పరిసరాలలో మూకలు ఎత్తుకొని పోతూండగా కారిపోయిన బియ్యం కనిపించాయి.

సంఘటన జరిగిన పది నిముషాలకు పోలీసులు నాలుగు లారీలలో అక్కడకు చేరుకున్నారు.

వియత్నాంలో అమెరికా జోక్యం పొరపాటే

ప్రిన్స్‌టన్, ఆగస్టు 6: వియత్నాంలో అమెరికా జోక్యం పొరపాటని ప్రపంచంలోని ప్రముఖ పోరులో 66 శాతం మంది అభిప్రాయపడుతున్నారు.

మొత్తం 1353 మందిని కలుసుకుని మాట్లాడడం జరిగింది. వారిలో ఎవరూ అమెరికన్లు లేరు. వారిలో 86 శాతం అమెరికా కల్పించుకోవడంతో అమెరికా ప్రతిష్ఠ పోయిందని భావిస్తున్నారు.

70 దేశాలకు చెందిన పౌరులను ప్రశ్నించడం జరిగింది. అందులో 6 కమ్యూనిస్టు దేశాలు. 59 శాతం పౌరులు ఉత్తర వియత్నాం పునర్నిర్మాణంలో అమెరికా సహాయపడాలని సూచించారు. 24 శాతం వ్యతిరేకించారు.

పశ్చిమ బెంగాల్ ఆహారమంత్రి రాజీనామా

కలకత్తా, ఆగస్టు 6: పశ్చిమబెంగాల్ ఆహారం, సరఫరాలు, పౌరసరఫరాల శాఖలమంత్రి శ్రీ కృష్ణకాంత్ మొయిత్రా మొన్న రాత్రి తమ మంత్రిపదవికి రాజీనామా ఇచ్చారు.

ఆయన రాజీనామాను ఆమోదించవలసిందిగా తాము గవర్నరుకు సిఫార్సు చేశామని ముఖ్యమంత్రి శ్రీ సిద్ధార్థ శంకరరే నిన్న నిక్కడ ఒక పత్రికా సమావేశంలో తెలియచేశారు. గవర్నరు దానిని ఆమోదించారని కూడా ఆయన పేర్కొన్నారు.

శ్రీ మొయిత్రా రాజీనామాకు కారణం ఇంకా తెలియ రావడం లేదు.

పురపాలక సంఘాలసేవలు, పంచాయితీలు, క్రీడా శాఖల మంత్రి శ్రీ ప్రపుల కాంతి ఘోష్‌కు, క్రీడా శాఖతోపాటు ఆహారం, సరఫరాలు, పౌర పరిశ్రమాభివృద్ధి శాఖల అప్పగించడం జరిగింది.

పురపాలక సంఘాల సేవలు, పంచాయితీ శాఖలను ముఖ్యమంత్రి తీసుకుంటారు.

రాత్రి ఢిల్లీ నుంచి ఇక్కడికి తిరిగి రాగానే ముఖ్యమంత్రి రైటర్స్ భవనానికి వెళ్ళి సీనియర్ మంత్రివర్గ సభ్యులతో అత్యవసర సమావేశం జరిపారు.

న్యూఢిల్లీలో ఉన్న తనకు శ్రీ మొయిత్రా తమ రాజీనామాలేఖ పంపించారని అర్ధరాత్రి జరిగిన పత్రికా సమావేశంలో ముఖ్యమంత్రి తెలియ చేశారు. రాజీనామాకు కారణాలను తరువాత తెలియ చేస్తానన్నారు.

రాజీనామాను ఆమోదించవలసివచ్చినందుకు తాము చింతిస్తున్నామన్నారు. శ్రీ మొయిత్రా విశ్వాసపాత్రుడు, కష్టించి పని చేయగల సమర్థుడు అని ఆయన పేర్కొన్నారు.

స్కయిలాబ్ కు చిల్లులు

హ్యూస్టన్, ఆగస్టు 6: అంతరిక్ష పరిశోధనాగారం (స్కయిలాబ్) శీతల యంత్ర విశేషాలు రెండింటికి చిల్లులు పడ్డట్లు గత రాత్రి కనుగొనబడింది. ఇందువల్ల, మొదట అనుకొన్నట్లు ఐదు నెలలపాటు స్కయిలాబ్ అంతరిక్షంలో వుంటుందా అన్నది కొంత సందేహాస్పదమే అయింది.

నేడు అంతరిక్షంలో నడవినప్పుడు ఆ తూట్లవిషయం ఏమిటో చూడవలసిందని వ్యోమగాములు కోరబడ్డారు.



సంప్రతింపులు సంతృప్తిగా ముగిసినమీదటే సమ్మె విరమణ

మద్రాసు, ఆగస్టు 6 : లోకో సిబ్బంది సమ్మె విరమణ అనేది, సంప్రతింపులు సంతృప్తికరంగా ముగిసిన మీదటే జరుగుతుందని దక్షిణ రైల్వే ఎంప్లాయీస్ యూనియన్ అధ్యక్షుడు శ్రీ కె. ఆనందన్ నంబియార్ నేడు ప్రకటించారు.

రైల్వేమంత్రి అహ్వానాన్ని పురస్కరించుకొని తాము, లోకో సిబ్బంది కార్యాచరణ సంఘ సభ్యులు నలుగురూ రేపు ఢిల్లీ వెడుతున్నట్లు కూడా ఆయన చెప్పారు. అక్కడ సంప్రతింపులు ఎట్టి షరతులు లేకుండానే జరుగుతాయన్నారు.

ఢిల్లీ వెళ్లే వారిలో లోకో సిబ్బంది సంఘ అధ్యక్షుడు శ్రీ ఎం. ఆర్. సభాపతి కూడా వుంటారన్నారు.

శ్రీ సభాపతిని అరెస్టు చేసిన వార్త నిజం కాదనీ, సంప్రతింపుల దృష్ట్యా ఆయనను అరెస్టు చేయరాదని ప్రభుత్వం ఉత్తరువులు చేసిందనీ తెలియవచ్చింది.

పరుకు రవాణా మెరుగుదల

దక్షిణరైల్వేలో ఒక్క మైసూరు డివిజన్లోతప్ప మిగతా అన్ని డివిజన్లలోనూ వేరు సరుకుల రవాణా మామూలు స్థాయికి వచ్చినట్లు అధికారులు ఈ మధ్యాహ్నం తెలియజేశారు.

మైసూరు డివిజన్లో ఒక గుడ్సు బండి పట్టాలు తప్పినందు వల్ల రాకపోకలకు అవరోధం ఏర్పడిందట.

లోకో సిబ్బంది పోజరు కూడా ఈరోజు మెరుగు అయిందిట.

అవసర వస్తువుల రవాణాకు ప్రాముఖ్యం ఇచ్చే నిమిత్తం కొన్ని దూరపు ప్రయాణం బండ్లను రద్దు చేశారు. అయితే బొంబాయి నుంచి రాయచూర్ వరకే నడుస్తూ వుండిన బొంబాయి — మద్రాసు మెయిలు, ఎక్స్‌ప్రెస్ బండ్లు ఇక మద్రాసు వరకూ వస్తాయనీ, తిరిగి ఇక్కడి నుంచే బయలుదేరుతాయనీ తెలిపారు.

ఉత్తర రైల్వేలో

ఇది ఇట్లా వుండగా ఉత్తరరైల్వే మొరాదాబాద్ డివిజన్లో సమ్మె చేస్తున్న సిబ్బంది, వారి కుటుంబాలూ మొరాదాబాద్ వద్ద పట్టాలపై బైఠాయించినందున ఆగిపోయిన సరాసరి బండ్ల ప్రయాణాలు రాత్రి తిరిగి ప్రారంభమైనట్లు వార్త వచ్చింది.

లోకో సిబ్బంది సమ్మెపై చర్చకు అనుమతి

న్యూఢిల్లీ, ఆగస్టు 6: శ్రీ ఎస్. ఎం. బెనర్జీ, శ్రీ సరూర్‌ముఖర్జీ మొదలైన ప్రతిపక్ష సభ్యులు గట్టిగా కోరగా లోకో సిబ్బంది సమ్మెపై దాదాపు ఒక గంటసేపు చర్చించడానికి సభాపతి అంగీకరించారు.

చర్చకై అహ్వానించబడిన లోకోసిబ్బంది సంఘం కార్యకర్తలపై వారంటులు జారీ అయివున్నాయనీ, వారు అరెస్టుకాకుండా చూడాలని శ్రీ ముఖర్జీ, శ్రీ బెనర్జీ కోరారు.

కోతలకు ముందే ఖరీఫ్ పంటలకు సేకరణ ధరల ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 6: రైతులకు ఉత్సాహ ప్రోత్సాహం నిచ్చేవిధంగా బియ్యం, ఇతర ఖరీఫ్‌పంట ఆహారధాన్యాలకు ధరలు నిర్ణయించాలని నేడు లోక్‌సభలో సభ్యులు వెలిబుచ్చిన అభిప్రాయంతో వ్యవసాయశాఖ సహాయమంత్రి శ్రీ ఏ. పి. షిండే ఏకీభవించారు.

శ్రీ అరవిందపటేల్, శ్రీ జగన్నాథరావు ప్రభృతుల ప్రశ్నలకు శ్రీ షిండే సమాధానమిస్తూ వచ్చే ఖరీఫ్ పంట సేకరణ ధరలు, కోతల తరుణానికి ముందే ప్రకటించబడుతాయన్నారు.

ధాన్యానికి న్యాయమైన ధరలు నిర్ణయించవలసిన అవసరాన్ని ప్రభుత్వం గుర్తించిందన్నారు.

వివిధ ఆహార ధాన్యాల రవాణా డిపార్టీల గురించి ప్రవీణుల సంఘం యిప్పుడు పరిశీలనలు జరుపుతున్నట్లు శ్రీ ఇంద్రజిత్ గుప్తకు తెలియ జేశారు. గోధుమకు సంబంధించిన ఇప్పటి ఈ ధరలు— 22 నుంచి 25 రూపాయలు చాలా హెచ్చు అని అన్నారు.

ఇంకొక ప్రశ్నకు మంత్రి సమాధానమిస్తూ వచ్చే సేకరణ తరుణంలోగా సేకరణ వ్యవస్థను ప్రభుత్వం పటిష్ఠం చేస్తుందనీ, వివిధ సంస్థల కార్యక్రమాలను మరింత చక్కగా సమన్వయపరచగలదని అన్నారు.

గుంతకల్లు, కర్నూలులో శ్రీ వాజపాయి పర్యటన

గుంతకల్లు, ఆగస్టు 6: జనసంఘ జాతీయకుడు, పార్లమెంటులో ప్రతిపక్ష నేత శ్రీ ఎ. బి. వాజపాయీ ఈ నెల 14, 15 తేదీలలో గుంతకల్లు, కర్నూలుకు రామన్నారని అనంతపురంజిల్లా జనసంఘ మండలి కమిటీ ఒక ప్రకటనలో తెలియజేసింది.

5-వ ప్రణాళికలో సోమశిల: కేంద్రానికి రాష్ట్రం సూచన

న్యూఢిల్లీ, ఆగస్టు 6 : 5వ ప్రణాళికలో సోమశిల ప్రాజెక్టును చేర్చవలసిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కోరిందని నీటిపారుదలశాఖ కేంద్ర ఉపమంత్రి శ్రీ బాలగోవిందవర్మ తెలియజేశారు.

రాజ్యసభలో శ్రీ పాపిరెడ్డి అడిగిన ప్రశ్నకు శ్రీ వర్మ ఇచ్చిన లిఖితపూర్వక సమాధానంలో నేడు ఈ విషయం తెలియజేయబడింది.

నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్మాణం ఖర్చు పూర్తిగా కేంద్రమే భరించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంగాని, మైసూరుగాని సూచించ లేదని గూడా ఆయన శ్రీ పాపిరెడ్డికి తెలియజేశారు.

నాంపెన్‌కు మైలు దూరంలో కమ్యూనిస్టు సైన్యాలు

నామ్‌పెన్, ఆగస్టు 6 : నామ్‌పెన్‌కు దక్షిణంగా ఒకమైలు దూరంలోకి కమ్యూనిస్టు సైన్యాలు చేరివున్నట్లు వార్తలు అందాయి. అమెరికా యుద్ధవిమానాలు తిరుగబాటు దళాలపై దాడులు జరుపుతున్నాయి.

సైగాన్ వంతెనకు అరమైలులోకి కమ్యూనిస్టు సైనికులు దొంగచాటుగా వొచ్చుకువచ్చినట్లు ఒక వార్త అందింది.

నామ్‌పెన్‌కు దక్షిణంగా వున్న ఒకటవ రోడ్డువద్ద భీషణపోరాటం సాగుతున్నది.

పాక్ అధ్యక్ష, ప్రధాన మంత్రి పదవులకు ప్రతిపక్షాల పోటీ

న్యూఢిల్లీ, ఆగస్టు 6 : ఆగస్టు 10వ తేదీన కొత్త రాజ్యాంగం ప్రకారం పాకిస్తాన్ అధ్యక్ష పదవికి జరిగే ఎన్నికలోను, 12వ తేదీన జాతీయ అసెంబ్లీలో ప్రధాని పదవికి జరిగే ఎన్నికలోను పోటీ చెయ్యడానికి నమినేషన్ ప్రతిపక్షాలు నిన్న ఇస్లామాబాద్‌లో తీర్మానించినట్లు పాకిస్తాన్ రేడియో ప్రకటించింది. శ్రీ అబ్దుల్ వాలీఖాన్ నమినేషన్ ప్రతిపక్షాల కొత్త నాయకుడు. పోటీదార్లు నిర్ణయమయ్యారు కాని వారి పేర్లు వెల్లడి చెయ్యబడలేదు.

శ్రీ భుట్టో, దేశంలో మరి రెండు నెలల్లో ఎన్నికలు నిర్వహించక తప్పని పరిస్థితి రాగలదని ఎయిర్ మార్షల్ అస్గర్‌ఖాన్ నాయకత్వానకల టెహ్రీక్ ఇస్తిక్ అల్‌పార్టీ భావిస్తున్నది.

శ్రీ భుట్టో జనసామాన్యం ఒత్తిడికి గట్టుకోలేక ఎన్నికలు జరుపవలసివుంటుందన్నారు.

'శ్రమవీర' పత్రిక ప్రదానం వాయిదా

న్యూఢిల్లీ, ఆగస్టు 6 : 'శ్రమవీర'పత్రిక ప్రదానోత్సవం రేపిక్కడ జరగవలసింది, తూర్పుజర్మనీ అధినేత వ్యక్తికి ప్రభుత్వం సంతాపదినంగా ప్రకటించినందువల్ల నిరవధికంగా వాయిదా పడింది.

విల్లివాకం కనకదుర్గా తెలుగు హైస్కూల్ శోచనీయ స్థితి

మదరాస్, ఆగస్టు 6 : 500 పైగా విద్యార్థులు, 20 మందికి పైగా అధ్యాపక సిబ్బంది కలిగి, గాలి,వెలుతురు వచ్చే సరి అయిన గదులుగాని, కనీసం కూర్చోటానికి బల్లలు కుర్చీలుగాని లేకుండా, కొన్ని తరగతులు చెట్ల కింద నిర్వహించబడుతూ ప్రాథమిక బోధన పరికరాలు సైతం లోచుకోని స్థితిలో— అదీ 25 సంవత్సరాలుగా—ఒక ఉన్నత పాఠశాల నడుపబడుతూ వుండటం ఎవరికైనా వూహించలేని విషయం.

మదరాసు శివార్లలో విల్లివాకంలో వున్న శ్రీ కనకదుర్గా తెలుగుహైస్కూలుఇట్టిస్థితిలో ఉన్నట్లు ప్రధానోపాధ్యాయులు శ్రీ త్రివుతరి సుందరేశన్, నిన్న సాయంత్రం పాఠశాల సంస్థాపన దినోత్సవసందర్భంలో వార్షిక నివేదికను చదివినప్పుడు విదితమైంది.

మదరాస్ నగర జనాభాలో తమ కంటె తక్కువసంఖ్యలో వున్న కన్నడులు, మళయాళీలు, గుజరాతీలు, తదితర అల్ప సంఖ్యాకవర్గాలు గొప్ప సంఘీభావంతో తమతమ మాతృభాషల రక్షణకు, అభివృద్ధికి ప్రభుత్వ సహాయాన్ని గూడా పెద్దగా అపేక్షించకుండా తమసొంతానే చక్కని భవనాలతో పాఠశాలలు నెలకొల్పుకొని సమర్థంగా నిర్వహించుకొంటూ వుండటం, 8 లక్షలకుపైగా వున్న తెలుగు వారికి కనుమరుగు కావాలనీ,వ్యాపారరంగం లోను, సినిమారంగంలోను, యితర రంగాలలోనున్నవారు తెలుగు ప్రముఖులు యీ పాఠశాల అభివృద్ధికి పూనికతో ముందుకు వచ్చి కృషిసాగించాలనీ యీ సమావేశంలో ప్రసంగాలు చేసినవక్తలు అన్నారు.

నిధులలోపం వల్ల ఆంధ్రప్రదేశ్, తమిళనాడు ప్రభుత్వాలు యిచ్చిన గ్రాంట్లు గూడా పూర్తిగా వినియోగించుకోలేక, అరంభించిన భవననిర్మాణం అసంపూర్తిగా నిలిచిపోయిందనీ, దీనిని పూర్తిచేయటానికి కొంత మొత్తాన్ని తక్షణం సేకరించవలసి వుంటుందనీ, యీ సమావేశానికి అధ్యక్షత వహించిన పాఠశాల కార్యనిర్వాహక మండలి అధ్యక్షుడు శ్రీ జె.వి. సోమయాజులు విజ్ఞప్తిచేశారు.

మదరాస్ స్టాన్లీ ఆస్పత్రి సర్జన్ డా. పి. ముద్దుకృష్ణారెడ్డి, విద్యవట్టు ఆసక్తి, గౌరవం నానాటికీ క్షీణించి పోతున్నందుకు విచారం వెలిబుచ్చారు.

శ్రీయులులు సీతారామదాస్, చెంబు రామయ్య, డా. కె.ఎస్.రంగస్వామి, గంగరాజు గోపాలయ్య, చలపతిరావు, కె. సుబ్బారావు, శరచ్చంద్రబాబు, సాంబశివరావు, కృష్ణమూర్తి విరాళాల సేకరణకు సూచనలు చేస్తూ యీ కృషిలో తమ సహకారాన్ని పోమీ యిచ్చారు.

సమావేశంలో యీ క్రింది విరాళాలు ప్రకటించబడ్డాయి : శ్రీ పి.కృష్ణయ్యచెట్టి రు. 101, శ్రీ యు.గోపాలస్వామిఅయ్యంగార్ రు. 101, డా. ముద్దుకృష్ణారెడ్డి రు. 116 (అడ్వాన్సు), శ్రీ కన్నయ నాయుడు రు. 116 శ్రీ జె.వి.సోమయాజులు రు. 516.

ఇవికాక పాటశాల అధ్యాపక సిబ్బంది ఒకరోజు జీతాన్ని సుమారు రు. 600 విరాళంగా ప్రకటించారు.

క్రింద టి ఎస్.ఎస్.ఎల్.సి. పరీక్షలలో ఎక్కువమార్కులు సాధించిన పాటశాల విద్యార్థులు సి.హెచ్.నరేంద్రనాథ్, పి.దామోదరం వి.చంద్రశేఖర్, వైజయంతీ, కె.సుధ, కె. వేణుయ్యకు బహుమతులు యివ్వబడ్డాయి.

పాటశాల రజతోత్సవాలు యీ సంవత్సరం నిర్వహింపబడనున్నట్లు ప్రధానోపాధ్యాయుడు శ్రీ సుందరేశన్ ప్రకటించారు.

ఆరంభంలో పాటశాల కరస్పాండెంట్ శ్రీ హనుమంతరావు, ముఖ్య అతిథులకు, సభికులకు స్వాగతం చెప్పారు.

జనగణమనతో సమావేశం ఆరైంది.

మార్స్ 6 రష్యా ప్రయోగం

మాస్కో, ఆగస్టు 6 : నడిపోరు రోజుల్లో మనుష్యులులేని మానవ వ్యోమనౌకను తాను ప్రయోగించినట్లు రష్యా నేడు ప్రకటించింది.

ఈ వ్యోమనౌక పేరు 'మార్స్—6' ఇందులో రష్యా, ఫ్రాన్సులకు చెందిన వైజ్ఞానిక పరికరాలు ఉన్నాయి. దీనిని నిన్న ప్రయోగించినట్లు 'టాస్' ప్రకటించింది. వ్యోమనౌక 1974 మార్చి ప్రారంభంలో కుజగ్రహ పరిసరాలను చేరుకొనున్నది.

'మార్స్—4' ను జూలై 21 న తేదీన, 'మార్స్—5' ను జూలై 25 న తేదీన రష్యా ప్రయోగించింది.

బస్తీ ఆస్తులపై గరిష్ట పరిమితి బిల్లు ఎప్పుడు?

న్యూఢిల్లీ, ఆగస్టు 6: పట్టణ ప్రాంతాల ఆస్తులపై గరిష్ట పరిమితి విధింపుకు సంబంధించిన బిల్లును ఎంతకాలంలో ప్రవేశపెట్టగలరని లోక్‌సభలో ఎన్ని సార్లు ప్రశ్నించినా, గృహనిర్మాణాల మంత్రి శ్రీ భోలాసింగ్ శాస్త్రి ఒక కాలపరిమితిని చెప్పటానికి నిరాకరించారు.

శ్రీ పయలార్ రవి అడిగిన ఒక ప్రశ్నకు సమాధానం యిస్తూ శ్రీ శాస్త్రి, ఈ బిల్లు విషయమై ప్రభుత్వం తీవ్రంగా పరిశీలిస్తున్నది' అని అన్నారు. కాశ్మీర్, మధ్యప్రదేశ్, అస్సాం, బీహార్, పంజాబ్‌రాష్ట్రాలు ఈ విషయమై యిదివరకే శాసనాలు చేశాయని ఆయన చెప్పారు.

[illegible] ఎప్పుడు అమలు చేయబడుతుంది' అని శ్రీ రవి ప్రశ్నించినప్పుడు, సంబంధించిన చట్టం క్షుణ్ణంగా పరిశీలించబడుతున్నది. పరిశీలన పూర్తి కాగానే దాన్ని పార్లమెంటులో ప్రవేశ పెట్టటం జరుగుతుంది' అని శ్రీ శాస్త్రి అన్నారు.

కాంగ్రెస్ కార్యవర్గ సభ్యుడైన శ్రీ రవి 'బిల్లును ప్రవేశ పెట్టటానికి ప్రభుత్వం ఎంతకాలం తీసుకోగలదు' అని ప్రశ్నించగా, సభాపతి 'కాంగ్రెస్ కార్యవర్గంలో మీరు ఎంతకాలం తీసుకుంటారో అంతకాలం' అని వ్యాఖ్యానించారు.

ఇతర ప్రశ్నలకు జవాబిస్తూ శ్రీ శాస్త్రి, బిల్లు పరిశీలన పరిశైనంత త్వరలో పూర్తి చేయబడ గలదని, ఫలానా తేదీకి పూర్తికాగలదని చెప్పటం కష్టం అని అన్నారు.

బిల్లు వస్తుందనే ఉద్దేశంలో, పెద్ద పెద్ద అస్తులు కలవారు తమ అస్తులను యితరులకు అమ్మటం మొదలుపెట్టారని పత్రికలు వెల్లడించినప్పటికీ చిత్రాలు తీసుకుంటా అని ప్రశ్నించగా, 'రేపు' అని మంత్రి జవాబిచ్చారు.

ఏథెన్స్ విమానాశ్రయంవద్ద అరబ్‌ల దౌష్ట్యం: ఒక భారతీయుడుసహా ముగ్గురి మృతి

ఏథెన్స్, ఆగస్టు 6: ఇక్కడి విమానాశ్రయంలో నిన్న ఇద్దరు అరబ్‌లు చేతిగ్రెనేడ్లు విసిరి, పిస్తోలులతో కాల్పులు జరుపగా ముగ్గురు మరణించారు. 55 మంది గాయపడ్డారు.

మృతులు ముగ్గురిలో ఒకరు భారతీయుడు. ఆ వ్యక్తి ఎవరయినదీ ఇంకా సరిగా తెలియదు. మిగతా ఇద్దరు అమెరికన్లు. ఒక స్త్రీ, పురుషుడు. అమెరికన్ పేరు ఆల్బర్ట్ కెరెన్. వయసు 53. ఆ యువతి పేరు శ్రీమతి జీనాలు సలాట్. ఆమె గ్రీక్—అమెరికన్. పోలీసు అధికారి ఒకరు ఈ వివరాలు తెలియజేశారు.

భారతీయుడయిన ఆ మహిళ పర్సు బయట తమను ఎవరో గమనించడానికి ముందుకు వస్తున్నదన్న భావంతో కమాండోలు వెళ్లి చేసి వుండవచ్చునని పోలీసు అధికారి చెప్పారు. ఆ సమయంలో కమాండో అధికారులో 35 మంది బందీలుగా వున్నారు. గాయపడిన వారిని ఆసుపత్రులలో చేర్చారు.

కాల్పులు జరిపినవారు బ్లాక్ సెప్టెంబరు కమాండోలేనని పోలీసులు ప్రకటించారు. కాని పీరాట్‌లోని పాలస్తీనా కమాండో సంస్థ ఈ దాడితో తమ కెట్టి సంబంధమూ లేదని విశదం చేసింది.

మధ్యాహ్నాలలో రెండు గంటల సేపు 35 మందిని బందీలుగా వుంచుకున్న పిదప కమాండోలు లొంగిపోయారు.

"ఎందుకోసం వచ్చామో ఆ పని ముగిసింది. మా లక్ష్యం సాధించాం" అని వారు పోలీసులకు చెప్పారు.

పెరీ అబీద్ వెళ్ళవలసివుండిన ప్రయాణికులపై ఈ దురంతం ఉసెత్తబడింది. దాని న్యాయార్థం వెళ్ళవలసివున్న ప్రయాణికులు ఈ దాడికి గురయారు. అది కమాండోల సాహసాటగా ఇప్పుడు తేలింది.

కమాండోలకు తర్ఫీదుగాడారులుగా వ్యవహరించిన ఇద్దరు అమ్మాయిలను కూడా అరెస్టు చేశారు.

గాయపడిన వారిలో 32 మంది స్త్రీలు, 23 మంది అమెరికన్లు లేదా గ్రీక్—అమెరికన్లు. కమాండోలను పోలీసువారు పట్టుకు లేయకు దెదుతుండగా ఒక గుంపు వారిపైపుకు ఆగ్రహంతో త్రోసుకువచ్చింది. వారిని తప్పడం, బాదడం కూడా జరిగింది.

తాము బ్లాక్ సెప్టెంబరు దళానికి చె

గంటల పంచాంగం

శ్రీమాదినం. శ్రావణ శుద్ధ నవమి మంగళవారం.

1973 ఆగస్టు 7 మంగళవారం. శుద్ధ నవమి సా 6–56. విశాఖ ఉ 6–44. వర్జ్యం సా. 11–13 ల 1–01 కు.

1973 ఆగస్టు 8 బుధవారం శుద్ధ దశమి రా 9–24, అనూరాధ సా. 9–39. వర్జ్యం ఉ. 3–58 ల 5–46 కు.

శ్రీపాలెంటి శంకుప్రసాద్
సంపాదకుడు
(1938—1972)

ఆంధ్రపత్రిక

ఒకుశేయివి యొనరించిన
ఖరవర యుత్రియము తన మనంబునకగు దా
పారులకు నవి పేయుకునికి
పరాయణము పరమ ధర్మపథముల కెల్లన్.
(మహాభారతము)

శ్రీమాదినం. శ్రావణ శుద్ధ నవమి
మంగళవారం

ఆహారం పరిస్థితి

దేశంలో ఆహార వస్తువుల పరిస్థితి రోజు రోజుకీ చెడిపోతోందని విస్పందేహంగా చెప్పవచ్చు. ఆంధ్ర ప్రాంతంలో అంగళ్లమీద దాడుల వార్తలు తరుచు వెలువడుతున్నాయి. మహారాష్ట్రలోకూడా కొన్ని రాజకీయ పక్షాలవారు కలుగజేసుకుని ధరలని తగ్గించటానికి పూనుకుంటూ ఉంటే పరిపాలకులు వారిని అనుసరించటానికి ప్రయత్నిస్తున్నారు. ఉత్తరప్రదేశ్‌లోని విభయినాలుగు జిల్లాలలో ముప్పయి వీడు దుర్భిక్షం ఏర్పడటం వలన జనమూరు అయిదు కోట్ల జనం బాధపడుతున్నారు. ఏనభయిఅయిదు అక్షరములు డెబ్బయిఅయిదులక్షల ఉన్నలకి తగ్గిన ఖరీఫ్‌పంట అంచనాలుకూడా తప్పు కావచ్చునని పి శ్రు ఱు లు అనుకుంటున్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆహార ధాన్యాల విషయంలో అక్రమాలకి పాలుపడిన వారిమీద తగిన చర్యలు తీసుకొనటానికి కొత్త అధికారాలని తీసుకుంటోంది. లోక్‌సభలో కేంద్ర ఆహారశాఖ సహాయమంత్రి శ్రీ షిండే రాబోయే పంటకాలంలో సేకరణ ధరలని హెచ్చించే అవకాశాన్ని సూచించారు. ఒక సభ్యుడు ప్రభుత్వం ధాన్యాన్ని సేకరించి సంపిణీ చేసేందుకు అయ్యే కర్చులని అధికంగా చూపిస్తోందన్న అనుమానాన్ని వెల్లడించారు. వానలు బాగా పడకపోవటంచేత ఏర్పడిన కొరతలు అధికారంలో ఉన్నవారు మంచిపేరు సంపాదించుకొనటానికి అనుసరిస్తూ వచ్చిన విధానాలవలన మరింత ఎక్కువ అయ్యాయనటంలో సందేహం లేదు. ఇప్పుడిప్పుడే, అన్ని రకాల ఆహార పదార్థాల ధరలూ ఇంత పెరిగిన తరువాత, పాలకులలో కొంత చైతన్యం కలిగినట్లుతోస్తుంది. పోయిన నెల ఆరవ తేదీకి పన్నెండు నెలలలో ప్రభుత్వరంగానికి బాంకులు వద్దాలుగు వలదల కోట్ల రూపాయలు అప్పు ఇచ్చాయిట. ఇది సంవత్సరంలో పదిహేడు శాతం అభివృద్ధితో సమానం. ఆహార పదార్థాల వెలలు ఒక ఏడాదిలో ఇరవయిమూడు శాతం పెరగటంలో ఆశ్చర్యంలేదు. భారత దేశంలోని రైతులకి ధరలు ఇవ్వటంలో పాదుపు చూపించే ప్రభుత్వం విదేశాలవారికి ఎంతయినా ఇవ్వటానికి వెనుదీయటంలేదనే ఆరోపణని పాలకులు పరిశీలించటం అవసరం. లోటుదారీ ద్రవ్యవిధానాలని మార్చుకొనటం కూడా అవసరమే. ఆహారధాన్యాల దిగుమతితోబాటు వంటనూనెలని కూడా దిగుమతి చెయ్యాలని కొందరు సూచిస్తున్నారు. పాదుపు, త్యాగం గురించి విసుగు లేకుండా మాట్లాడే రాజకీయవాదులు ఎంతఆడంబరంగా జీవిస్తున్నారో సామాన్య జనం చూస్తూనే ఉన్నారు. ఇటువంటి వారు ఇతరులకి ఆదర్శంగా ఉండటానికి ప్రయత్నించాలని కొందరు సూచిస్తున్నారు. తమ ప్రచారానికి కట్టుబడి పోయినవారు ఎంతవరకు తమ విధానాలని మార్చుకొనగలరో ముందు ముందుగాని తెలియదు.

ఆహారం, ఔషధాలలో కల్తీ మహాఘోరం:

తక్షణ నివారణ చర్యలకై ప్రభుత్వానికి నందా విజ్ఞప్తి

న్యూఢిల్లీ, ఆగస్టు 6 : దేశంలో ఆహారం లోనూ, ఔషధాల్లోనూ కల్తీ అధికంగా అరుగుతున్నదని. ఇది మానవాళిపై జరుగుతున్న ఘోరమైన వేరమని మాజీ దేశోద్యోగమంత్రి శ్రీ జి. ఎల్. నందా మానవ ధర్మసంస్థ ప్రథమ మహాసభల్లో ప్రసంగిస్తూ అన్నారు.

కల్తీలో అనితియొక్క నిక్కృష్టరూపాన్ని చూడవచ్చని, కల్తీని నివారించటానికి ఎన్ని శాసనాలున్నా ప్రయోజనం లేకపోతున్నదని ఆయన అన్నారు.

కల్తీ విరోధ బాధ్యత అప్పగించబడిన శాఖలలో తగినంత సిబ్బంది లేకపోవటమో, వున్నవారే అవినీతికి పాల్పడటమో జరుగుతున్నదని ఆయన అభిప్రాయపడ్డారు.

కలి అనేది ప్రాణకణాలకు ఉపయోగించే కొనుల్లో సైతం ప్రవేశించిందనీ తిని బండారాలలో అనేక విషకారాలైన రంగులు వాడబడుతున్నాయనీ, ఈసంఘ నిరోధ కార్యక్రమం విలాటంకింగా సాగిపోతున్నదనీ, ప్రజలు నేడ్మాల దయా ధర్మభిక్షకు వదలివేయబడుతున్నారని ఆయన అన్నారు.

కల్తీ నివారణకు ప్రభుత్వం పత్యవసర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

తిరుపతిలో మరికొన్ని చౌక దుకాణాలు : మున్సిపల్ చైర్మన్ విజ్ఞప్తి

తిరుమల, ఆగస్టు 6 : తిరుపతి పట్టణంలో మరికొన్ని చౌక దుకాణాలు నెలకొల్పవలసిన అవసరం ఉన్నదని స్థానిక ప్రజలకు అంటేట్టు కూడాలని జిల్లాకలెక్టరు శ్రీ ఎ. రత్నయ్యకు తిరుపతి మున్సిపాలిటీ సంఘ అధ్యక్షుడు, కానుమందిరి వళ్ళుడు శ్రీ పి. యస్. గజపతిరెడ్డి విజ్ఞప్తి చేశారు.

ప్రస్తుతం వున్న దుకాణాలు గిడ్డంగులు మండే నరుకులు వెంటనే మూయి చేయాలనీ, బ్లాక్ మార్కెట్టింగ్ అక్రమార్జనలు చర్యలు తీసుకోవాలనీ జిల్లా కలెక్టరును ఆయన కోరారు.

తిరుపతి పట్టణంలో ఇటీవల నిత్యావసర వస్తువుల వరలు విపరీతంగా పెరిగిపోయి స్థానిక ప్రజలు పలు ఇబ్బందులకు గురి అవుతున్నారు. (స్వ.వి.)

ప్రపంచ రబ్బరువిపణిలో భారత్ ప్రవేశం

కొచ్చిన్, ఆగస్టు 6 : రు. 5 లక్షలు పెట్టుబడితో 100 టన్నుల రబ్బరును భారత దేశం ప్రథమ పర్యాయం ఎగుమతిచేసి ప్రపంచరబ్బరు విపణిలో ప్రవేశించింది. ఈ సరుకును జపాన్ రేవుపట్టణం యోకహామాకు వెళ్లే ఒక రష్యన్ వోడకు కేంద్ర వాణిజ్య శాఖ ఉపమంత్రి శ్రీ ఎ. పి. జార్జి నేడు నిక్కడ అప్పగించారు.

ఇలా రబ్బరును ఎగుమతి చేయడం భారతదేశం ఆర్థిక ప్రపపాయ రంగాలలో సాధించిన అభివృద్ధికి చిహ్నమని ఆయన ఈ సందర్భంలో ఆ వోడ కెప్టెన్‌కు తెలియచేశారు.

ప్రస్తుతానికి భారత దేశం 500 టన్నుల రబ్బరు ఎగుమతిచేయాలని నిశ్చయించింది. వెళ్లిమ జంపోకు బ్రిటన్‌కు మరో 1000 టన్నుల రబ్బరు ఎగుమతికి స్టేట్ ట్రేడింగ్ కార్పొరేషన్ ఆర్డర్లు సంపాదించింది. ఈ సరుకుకూడా త్వరలో ఎగుమతి చేయబడుతుంది. మిగతా సరుకుకు ఆర్డరు సంపాదించేందుకు కృషి జరుగుతోంది అని శ్రీ జార్జి పేర్కొన్నారు.

స్టేట్ బ్యాంకు సహాయంతో వ్యవసాయ సేవా కేంద్రం

భద్రాచలం, ఆగస్టు 6: లక్షా, తొమ్మిదివేల రూపాయల ఖర్చుతో ఏర్పాటు చేయబడ్డ వ్యవసాయ సేవాకేంద్రానికి హైదరాబాద్ స్టేట్‌బ్యాంక్ మేనేజరు శ్రీ కె.మధుసూదన రావు నిన్న నిక్కడ ప్రారంభోత్సవం జరిపారు.

ఈ కేంద్రం ఏర్పాటుకు స్టేట్‌బ్యాంకు లక్ష్య సహాయం చేసింది. చుట్టు ప్రక్కల ఏజన్సీప్రాంతంలోని నిన్నరైతులు వ్యవసాయ రంగంలో యంత్రాలు వాడటానికి ఈ కేంద్రం తోడ్పడుతుంది.

అటూ వా, (కెనాడా), ఆగస్టు 6: కామన్‌వెల్త్ మహాసభకు వచ్చిన ప్రధాన మంత్రులు నాలాంతంలో క్వీన్ ఎలిజబెత్‌లోని బెంగ్లాంబల్ గోల్ఫ్ ఆడుకొన్నారు. పడవలో షికారు చేశారు. కొనడం, బ్రెడ్ విత్ లోక్కారు కూడా.

సుందరకాండ

యామిజాల పద్మనాభస్వామి

30 వ సర్గ

సతతయా చ కృతే శ్చ
సహాసా రాక్షసీగణః
నానాప్రహ రణోఘోరః
సమేయాదంతకోపమః 22

ఆమె వేసిన కేక విని ఇటూ అటూ ఉన్న రాక్షస స్త్రీలందరూ మూకమూకలుగా వచ్చి పడతారు. మామూలుగా చూడడానికే, యముడులాగా ఉన్నారు వీళ్ళు. రకరకాల మారణాయుధాలు పట్టుకుని వాళ్ళు ఘోరంగా అరుస్తూ నా మీదికి వచ్చి పడతారు.

తతో మాం సంపరిక్షిప్య
సర్వతో విక్రతాననాః
వదే చ గ్రహణే చైవ
కుర్యుర్వ్యత్నం మహాబలః 23

ఈ తల్లిని విడిచిపెట్టి వికారంగా గుడ్లు తిప్పుతూ అట్టహాసాలు చేస్తూ నన్ను చుట్టుముట్టి పట్టి బంధించవచ్చు. లేదా నన్ను చంపడానికేనా సిద్ధపడవచ్చు. చూడడానికి ఆడవాళ్ళుగాని వీళ్ళు బలానికి ఎదురొడ్డి నిలిచే సుగవా దుండడు. ఒక్కొక్క రక్కసి వందమంది మగవాళ్ళకి సెట్టు.

తం మాం శాఖాః ప్రశాఖాశ్చ
స్కంధా శ్చోత్తమ శాఖినాం
ధ్వస్తా శ్చ పరిధావంతం
భవేయుః పరిశంకితాః 24

వాళ్ళు పట్టుకోడానికి వీలియ్యక నేను ఆ చెట్టు కొమ్మకీ యీ చెట్టుకొమ్మకీ, పరుగెత్తవలసి వస్తుంది. దాని లో వాళ్ళకి అనుమానం కలుగుతుంది. (ఈ కోతి, సీతకి సంబంధించిన వాళ్ళివల్ల పంపగా వచ్చిన గూడచారుడు కావచ్చు అని వాళ్ళకి సందేహం కలగవచ్చు అని భావం.)

మమ రూపం చ సంద్రేక్ష్య
వనే విచరతో మహత్
రాక్షస్యో భయవిత్రస్తా
భవేయు ర్విక్రతస్వరాః 25

అలా చెట్టుమీంచి చెట్టు మీదికి కొమ్మ మీంచి కొమ్మకి దాటుతూ, ప్రాకుతూ పరుగెత్తుతూన్నప్పుడు నా భయంకర రూపం చూసి రాక్షస కాంతలు భయపడి కలగాముగాలుడుతూ గగ్గోలు చేస్తారు.

తతః కుర్యు స్సమాహ్వానం
రాక్షస్యో రక్షసా మపి
రాక్షసేంద్ర నియుక్తానాం
రాక్షసేంద్ర విశేషనే. 26

కొందరు రావణుడి దగ్గరకు పరుగెత్తి వెళ్ళి, నా విషయం చెప్పవచ్చు. వెంటనే రావణుడు దగ్గర ఉన్న రాక్షసులను నా మీదికి వెళ్లండని సరవుతాడు.

తే శూల శర నిస్త్రింశ
వివిధాయుధ పాణయః
ఆపతేయు ర్మదభిముఖాః
వేగవోద్వేగకారిణః 27

అలా రావణుడు పంపిన రాక్షస మూకలు, బాణాలు, కత్తులూ, కటారులూ అనేకరకాల మారణాయుధాలు ధరించి కోలాహలంగా మహోత్సాహంతో, మహోద్వేగంతో లంకలో ఉన్న వారందరికీ ఉద్దేశం కలిగేట్టు విజృంభించి వచ్చి నాపై పడతారు.

(సశేషం)

ఆకాశవాణి

బుధవారం, ఆగస్టు 8

హైదరాబాద్—ఏ
405.4 మీటర్లు.

ఉ. 6—10 భక్తిరంజని: దశావతార కీర్తనలు, రామదాస్, పురందరదాస్, కృష్ణశాస్త్రి కృతులు 7—15 గానమధ 8—20 పరలక్ష్మీవిజయరాఘవస్ : వీణ మ. 12—05 పరలక్ష్మీ విజయరాఘవస్ : వీణ 1—10 చిత్రసీమ : పాంతకులు—దేవాంతకులు, ఆత్మీయులు, పవిత్రబంధం, జీవనతరంగాలు, కంచుకోట

సా. 5—30 విజయవాడవళి 8—00 చిత్రసీమ : శారద, బంగారు మనసులు, ఆత్మగౌరవం, ఉషాపరిణయం, 8—30 లలితగీతం కె. ప్రియంవద 8—45 మధుర స్మృతులు : కన్నాంబ 9—15 విజయవాడ వళి.

హైదరాబాద్—బి
217.4 మీటర్లు.

ఉ. 7—05 ఎ.నాగముశీల : సితార్ 8—10 ఎమ్. సీతామహాలక్ష్మి, ఎమ్.నరలక్ష్మి 8—25 చిత్రసీమ మ. 2—00 చోటాభాస్ : తబ్లా 2—50 చోటాభాస్ : తబ్లా సా. 9—30 చోటాభాస్ : తబ్లా

విజయవాడ
357.1 మీటర్లు.

ఉ. 6—04 భక్తిరంజని. ముకుందమాల భజన్ 8—20 హైదరాబాద్‌వళి మ. 12—05 రుద్రరాజా సుబ్బరాజు 1—20 చిత్రతరంగిణి : రైతుబిడ్డ, రంగేళరాజా, భలేపాప. 2—10 కల్పలత (పాటలుకోరిన పాటలు

సా. 5—30 రుద్రరాజు సుబ్బరాజు 6—20 చిత్రతరంగిణి: రాజోలరహస్యం, దసరాబుల్లోడు, అమాయకురాలు 9.15 పుదుకోట్టై అర్.నృసింహమూర్తి : వీణ, భజగోవిందం : పృథివంగం

మద్రాస్—ఎ
416.7 మీటర్లు.

ఉ. 6—35 సంగీతమృతం : పి.కె. పట్టమ్మాళ్ 7—25 సంగీతమంజరి ఎమ్.బాలమురళీకృష్ణ, 7—45 పి.ఎస్. గోవిందస్వామి : నాదస్వరం టి. ఎ. రామలింగం : వోలు 9—04 చిత్రగానం మ. 12—30 సెల్లిపై : ఎ.సిత్యకళ

(మిగతా 8 వ కాలంలో)

సమ్మె విరమించి చర్చలకు వీలు కల్పించాలని రైల్వేలమంత్రి శ్రీమిశ్రా విజ్ఞప్తి

రాష్ట్రపతి విజ్ఞప్తి

న్యూఢిల్లీ, ఆగస్టు 5 : రైల్వే లోకో సిబ్బంది తమ సమ్మెను వెంటనే విరమించి తమ కోర్కెల సాధనకు శాంతియుత పద్ధతులను అవలంబించాలని రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి కోరారు. ఈ ఉదయం రాష్ట్రపతిని కలుసుకొని మాట్లాడిన పార్లమెంటు సభ్యుడు శ్రీ టి. వి. ఆనందన్ ఈ విషయం తెలియజేశారు.

అహారధాన్యాలు, ఇతర అత్యవసర వస్తువులు రవాణా త్వరితంగా జరగవలసిన ప్రస్తుత సమయంలో కార్మికులు సమస్యలను నిర్మాణాత్మక దృక్పథంతో పరిశీలించాలని రాష్ట్రపతి కోరుతున్నట్లు శ్రీ ఆనందన్ చెప్పారు.

క్షామం, ప్రస్తుతం ఏర్పడిన వరదల వల్ల దేశం ఎదుర్కొంటున్న సమస్యలను మరింత ఎక్కువ చేయవలదని కూడా రాష్ట్రపతి కార్మికులకు విజ్ఞప్తి చేశారు.

నిషేధాజ్ఞలు

హైదరాబాదు, ఆగస్టు 5 : జంటనగరాల్లో సభలు, వూరేగింపులు, కవాతులు నిషేధిస్తూ, పోలీసు కమిషనర్ ఉత్తరువు జారీ చేశారు. ఈ ఉత్తరువు రేపు ఉదయం 6 గంటల నుండి ఆగస్టు 12వ తేదీ ఉదయం 6 గంటల వరకు అమలులో వుంటుంది.

న్యూఢిల్లీ, ఆగస్టు 5: ఇంజనుడ్రయివర్లు తమ సమ్మెను విరమించి వారి నాయకులలో చర్చలకు వీలు కల్పించే పక్షంలో అరెస్టయిన లోకో సిబ్బందిని—సంఘం కార్యకర్తలు సహా అందరినీ తక్షణం విడుదల చేయించగలమని రైల్వేలమంత్రి శ్రీ ఎల్. ఎన్. మిశ్రా హామీ నిచ్చారు.

ఎం. పి. లు శ్రీఇంద్రజిత్‌గుప్త, శ్రీఎస్. ఎం. బెనర్జీ, కార్మిక కాంగ్రెసు కార్యదర్శి శ్రీ డాంగేలతో మాట్లాడుతూ శ్రీ మిశ్రా ఆదిధంగా చెప్పినట్లు వేడిక్కడ వెలువడిన ఒక అధికార ప్రకటనలో తెలుపబడింది. ఆముగ్గురూ లోకోసిబ్బంది సమ్మె సందర్భంగా మంత్రిని ఇవాళ కలుసుకున్నారు.

చర్చలలో పాలొ నడానికి వస్తున్న సిబ్బంది ప్రతినిధులను కూడా ఏవిధంగానూ వేధించడం జరుగదని కూడా శ్రీ మిశ్రా ఈప్రతినిధి వర్గానికి హామీ నిచ్చారు. సమ్మె విరమించిన పదు రోజులలోగా ఈ చర్చలు జరుగవచ్చని ఆయన సూచించారు.

గత మే నెలలో జరిగిన సమ్మె సమయంలో తాము ఇచ్చిన్న హామీలకు తిట్టుబడి వున్నామని మంత్రి వారికి స్పష్టం చేశారు. మే 24న వుండిన పరిస్థితిని యథాతథంగా వుంచగలమని వివరించారు.

మంత్రి ఇచ్చిన హామీలను సమ్మెచేస్తున్న సిబ్బందికి నివేదిస్తామని ప్రతినిధివర్గం వారు వాగ్దానం చేశారు.

వర్షంవల్ల హైదరాబాద్ తొలి రోజు రేసులు రద్దు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఆగస్టు 5 : నిన్న రాత్రి కురిసిన భారీవర్షం మూలంగా వేడు లుక్కడ మలక్‌పేటలో ప్రారంభం కావలసిన గుర్రపు పందెములు రద్దు అయినాయి.

ఇవాళ జరుగవలసిన కార్యక్రమం ఆగస్టు 11వ తేదీన జరుగుతుందని, హైదరాబాద్ రేస్ క్లబ్‌వారు ప్రకటించారు. ఇవాళకు తీసుకున్న యాక్సెప్టెన్సులు 11వ తేదీకి చెల్లుతాయి.

సైనిక పాఠశాలల్లో చేరే వెనుకబడ్డ కులాల పిల్లలకు ప్రోత్సాహం

న్యూఢిల్లీ, ఆగస్టు 5: సైనిక పాఠశాలల్లో వెనుకబడిన కులాల, వెనుకబడిన జాతుల పిల్లలు ఎక్కువ సంఖ్యలో చేరేందుకు ప్రోత్సాహపరిచేందుకు వీలుగా కొత్త రాయితీ ఒకటి ఇవ్వబడింది.

వారిపాఠశాలలో చేరేందుకు జరిగే ప్రవేశ పరీక్షలలో ఏ రెండు పరీక్షా పత్రాలలో నైనా కనీసం 32 శాతం మార్కులు, మిగిలినవాటిలో కనీసం 25 శాతం మార్కులు తెచ్చుకోవాలి. మొత్తంపైన వీరికి 32శాతం మార్కులు రావాలి. ఇతర వర్గాలవారికి ఈశాతం 40 గా ఉంది.

పాల వ్యాన్ చెటుకు గ్రుద్దుకోగా ఇద్దరి మరణం

మచిలీపట్నం, ఆగస్టు 5 : ప్రభుత్వ పాల ప్రాజెక్టుకు చెందిన ఒక పాల వ్యాన్ మొన్న రాత్రి పామర్రు సమీపాన ఒక చెట్టుకు గ్రుద్దుకోగా ఇద్దరు చనిపోయారు. వారిలో ఒకరు స్త్రీ.

చనిపోయిన వ్యాన్ క్లీనరు ఇక్కడ ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్చబడ్డాడు. డ్రయివరుకు స్వల్పగాయాలయినవి. పోలీసు డివై. ఎస్. పి శ్రీ సుబ్బరాయుడు ఈ విషయం తెలియజేశారు. దర్యాప్తు సాగుతున్నది.

ముఖ్యమంత్రిగా వుండటానికి కావలసిన అర్హతలు

—కాంగ్రెసు అధ్యక్షుని వివరణ

భోపాల్, ఆగస్టు 5: ఒకముఖ్యమంత్రి సవరిలో వుండటానికి హైదరాబాదు గాని లేక నెబారిట్ గాని "ఛిక్కెక కారణం" కాజాలదని పార్టీ అధిష్ఠానవర్గం అభిప్రాయంగా వున్నట్లు కాంగ్రెస్ అధ్యక్షుడు డా. శంకర్‌దయాల్ శర్మ సూచించారు.

ఒక ముఖ్యమంత్రి ఎట్టివాడైనదీ నిర్ణయించటానికి ఆయన సమర్థత, పని నిర్వహణ తీరు, కొలమానంగా తీసుకొనవలసి వుంటుందని యిక్కడి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ డా. శర్మ విశదం చేశారు.

ఒక ముఖ్యమంత్రి సరిగా వ్యవహరించేంతవరకు కాంగ్రెస్ అధిష్ఠానవర్గం మంచి మార్కుశాతం మర్దు పొందుతుంటాడని ఆయన అన్నారు.

పరిస్థితులను బట్టి, అధిష్ఠానవర్గం సంతృప్తి చెందే పక్షంలో, రాష్ట్రశాసనసభా సభ్యుల విశ్వాస ప్రకటన కోరవలసివస్తే ఒక ముఖ్యమంత్రిని కోరటం జరుగుచున్నదని ప్రశ్నల పరంపరకు సమాధానం యిస్తూ డా. శర్మ చెప్పారు.

కాంగ్రెస్ నియమావళి ప్రకారం, అధిష్ఠానవర్గం అనుమతి లేకుండా నాయకత్వం మార్పు తీసుకురావటానికి వీల్లేదని కాంగ్రెస్ అధ్యక్షుడు తెలియ జేశారు.

"ముఖ్యమంత్రి పనిచేసే తీరు అన్నదానికి తమ అభిప్రాయాన్ని గురించి ప్రశ్నించగా, అది అనేక విషయాలు గురి గుచ్చబడిన విస్తృత ప్రాతిపదిక గల పదమని ఆయన సమాధానం చెప్పారు.

రాష్ట్రాలలో ప్రత్యర్థివర్గంవారి యిబ్బందులన్నిటినీ అధిష్ఠానవర్గం పరిశీలిస్తుందని డా. శర్మ తెలిపారు.

కాంగ్రెస్‌వారుచేసే ఫిర్యాదులేవి అలక్ష్యం చేయబడవన్నారు. అయితే ఒక నాయకుణ్ణి అప్రతిష్ఠపాలు చేసే ఉద్దేశంతో చేయబడే తప్పు ఆరోపణను కఠినంగా వ్యవహరించటం జరుగుతుం దని కాంగ్రెస్ అధ్యక్షుడు హెచ్చరించారు.

ఒక నాయకునికి అనుకూలంగా గాని, లేక వ్యతిరేకంగా గాని ప్రారంభించే సంతకాల ఉద్యమాలను గూడా అధిష్ఠానవర్గం తీవ్రంగా నిరసిస్తుందని ఆయన చెప్పారు.

కాంగ్రెస్‌వాదులు తమ సాధక బాధకాలను బహిరంగంగా వెళ్లబోసుకోవటం గాని, లేక వ్యక్తికల వద్దకు వరుగులు తీయటం గాని అధిష్ఠానవర్గం సహించదవ్వారు.

గుజరాత్, బీహార్‌లలో తాను పెట్టిన 'బిబేదార్లు' మారిపోవటం వల్ల, యితర రాష్ట్రాలలోని పార్టీ నాయకులలో 'బిబేదాలు' పొడసూపటంవల్ల శ్రీమతి ఇందిరాగాంధికి పార్టీపై గల పలుకుబడి తగ్గిపోతున్నదన్న కొందరి భావాన్ని కాంగ్రెస్ అధ్యక్షుని దృష్టికి తేగా యివన్నీ అర్థంలేని, నిరాధారమైన వూహాలని డా. శర్మ అన్నారు.

ఏ ముఖ్యమంత్రి అయినా ప్రధానమంత్రి మద్దతుదారని అనటం కేవలం తప్పు. ముఖ్యమంత్రులందరూ, వారి వారి శాసన సభా వక్షాలచే క్రమపద్ధతిలో ఎన్నుకొనబడిన నాయకులు, శ్రీమతిగాంధి, ఎప్పటలాగ బలంగావున్నారు" అని కాంగ్రెస్ అధ్యక్షుడు చెప్పారు.

పోర్టబుల్ ఎక్స్‌రే

బెంగుళూరు, ఆగస్టు 5 : చేతితో మోసుకొని వెళ్ళటానికి వీలైన ఎక్స్‌రే యంత్రాన్ని, (పోర్టబుల్ ఎక్స్‌రే) మైసూరు ప్రభుత్వం యాజమాన్యాన గల రేడియో ఎలెక్ట్రికల్ మాన్యుఫాక్చరింగ్ కంపెనీ (డెమ్‌కో) వారు తయారు చేశారు. దేశంలో యిలాంటి యంత్రం తయారు కావటం యిదే ప్రథమం.

రికార్డింగ్‌కు ఉపయోగించే టేపులను ఉత్పత్తి చేయవలసిందని అమెరికన్ సంస్థ ఒకటి రెంకోసు కోరింది. ఈ టేపులపై ఉపయోగించే పూతకు కావలసిన మాగ్నెటైట్ ఇనుప బినిజం రాష్ట్రంలో కొల్లలుగా వుంది.

రెమ్‌కో కంపెనీ వారు యిటీవల అర్థికంగా చాల యిబ్బందుల్లో పడ్డారు.

దేశంలో రేడియోలు 50 రెటు పెరుగుదల

న్యూఢిల్లీ, ఆగస్టు 5: స్వాతంత్ర్యం వచ్చిన నప్పటినుంచి దేశంలో రేడియోల సంఖ్య 50 రెట్లు పెరిగింది.

స్వాతంత్ర్యం వచ్చినప్పటికి రేడియో సెట్టులు కలుగున్న వారి సంఖ్య 2.75 లక్షలు మాత్రమే. 1972 డిసెంబరు 31 కి ఈ సంఖ్య 129 లక్షలు అయింది.

ఏడిన రేడియో సర్కిళ్ళలో సమోపార్జన 19 లక్షల రేడియో లైసెన్సులతో ప్రథమ స్థానం సంపాదించింది. 14 లక్షల లైసెన్సులతో పంజాబ్ రెండో స్థానం, 13 లక్షల లైసెన్సులతో తమిళనాడు మూడవస్థానం పంపాదించాయి.

లైసెన్సు ఖరుసు, సర్వీసు ఛార్జీలద్వారా 1972 లో రు. 15.64 కోట్ల ఆదాయం వచ్చింది.

20 లక్షల స్టెర్లింగ్ జవుళి ధ్వంసం

బాంకాక్, ఆగస్టు 5 : బాంకాక్ నుండి రత్నాన్ నది ప్రాంతంలోని సముత్ ప్రకరన్ రాష్ట్రంలో అగ్నిప్రమాదం సంభవించి వంద మిలియన్ బహత్ (రెండు మిలియన్ స్టర్లింగ్) విలువ వస్త్రాలు ధ్వంసం అయ్యాయని నేడు పోలీసులు చెప్పారు.

అగ్నిప్రమాద కారణాలను నిర్ణయించటానికి పదిమందిని నియమించినట్లు పోలీసులు చెప్పారు.

ఏజయవాడలో 7 న హోటళ్ల హర్తాళ్

ధరల పెరుగుదలకు నిరసనగా

విజయవాడ, ఆగస్టు 5: ఆహార ధాన్యాల, వంటనూనెల ధరల పెరుగుదలకు నిరసనగా 7న తేదీన ఇక్కడి హోటళ్ల యజమానులు 'హర్తాళ్' జరుపనిశ్చయించారు.

కంట్రోలు ధరకు సరుకు సరఫరా చేసేందుకు అధికారులు పూనుకోకపోతే ధరలు పెంచక తప్పని పరిస్థితి ఏర్పడగలదనీ, లేక పోతే నిరవధికంగా వ్యాపారాన్ని మానుకోవలసి వస్తుందని హోటల్ యజమానుల సంఘం ఒక ప్రకటనలో తెలియచేసింది.

ధరవిషయమై విజయవాడపాల ఫాక్టరీకి, ఉత్పత్తిదార్లకు తగాదా

విజయవాడ, ఆగస్టు 5: ఆగస్టు 11 నుంచి యిక్కడి పాల ఫ్యాక్టరీకి పాల సరఫరాను ఆపివేయాలని విజయవాడ పాల ఉత్పత్తిదారులు సంఘం నిన్న యిక్కడ సమావేశమైనప్పుడు నిర్ణయించింది.

పాల కమీషనర్ నిర్ణయించిన ధర ఉత్పత్తిఖర్చుకు చాలదని, యీ సంఘం అభిప్రాయపడింది. ఈ తీర్మానంలో పాలుపంచుకున్న పాలఉత్పత్తిదారులు సంఘం నిన్న యిక్కడ సమావేశమైనప్పుడు నిర్ణయించింది.

పాల కమీషనర్ నిర్ణయించిన ధర ఉత్పత్తిఖర్చుకు చాలదని, యీ సంఘం అభిప్రాయపడింది. ఈ తీర్మానంలో పాలుపంచుకున్న పాలఉత్పత్తిదారులు సంఘం నిన్న యిక్కడ సమావేశమైనప్పుడు నిర్ణయించింది.

పాల ఉత్పత్తిదార్లు తమ కోర్కెలను కమీషనర్‌లో తాము జరిపిన చర్చల వల్ల సంతృప్తికరమైన పరిష్కారం మార్గం ఏర్పడుతుందని ఆశించామన్నారు. పాల ఉత్పత్తిదారులు ఆగస్టు 11 నుంచి పాల సరఫరా నిలిపివేయాలని నిర్ణయించారు. ఈ విషయం తెలియజేశారు. దర్యాప్తు సాగుతున్నది.

ప్రముఖ చిట్ ఫండ్ కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ అరెస్టు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 5 : ఇంటెగ్రేటెడ్ ఇన్‌వెస్ట్‌మెంట్స్ అండ్ చిట్‌ఫండ్స్ కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ కె. వాగభూషణరావు రు. 3 లక్షల మేరకు మోసం చేసి దుర్వినియోగం చేశాడన్న ఆరోపణపై మొన్న అరెస్టు చేయబడ్డారు.

వేలం రిజిస్టర్‌లో బినామీ పేర్లు చేర్చటం ద్వారా నిందితుడు, చిట్ మొత్తాలను వేలంచేశాడనీ, రెండుసార్లు బినామీ పేర్లతో చిట్ ఉ వేలం వేసి, దుర్వినియోగం చేయబడిన మొత్తాలను కనిపించకుండా చేసేందుకు అకౌంటు పుస్తకాలలో తప్పు లెక్కలు వ్రాశాడని పోలీసులు చెప్పగా దానిని బట్టి తెలుస్తున్నది.

బినామీ సభ్యులను చేర్చి, ఆ బినామీ సభ్యుల తరపున తాను పాట పాడుతూ వచ్చాడని గూడా చెప్పబడుతున్నది.

సైనా నిందితుడు, యీ సంస్థను, 'చిట్స్ రిజిస్టర్'లో నమోదు చేయలేదని గూడా పోలీసులు చెప్పారు.

ఈ చిట్‌ఫండులో సభ్యులుగా చేరిన అనేకమంది పురప్రముఖులు, ఉద్యోగ విరమణ చేసిన ఉన్నతాధికారులు, వ్యాపారస్థులు ప్రభుత్వోద్యోగులు నిందితునిచే మోసగింపబడ్డారని పోలీసులు తెలియజేశారు.

సిట్ క్రైమ్ బ్రాంచి ఇన్‌స్పెక్టరు శ్రీ బి. ముకుందర్ నిందితుని అరెస్టు చేశారు. పోలీస్ అసిస్టెంట్ కమిషనర్ శ్రీ కె. నరసింహా సహాయంతో తదుపరి దర్యాప్తు కొనసాగుతున్నది.

హైదరాబాదు, ఆగస్టు 5: గోపనపల్లి ప్రాంతంలోని ఒక రవాణా సంస్థలో 1240 కిలోగ్రాముల క్లోరాల్ హైడ్రేట్ ఉన్న 31 పెట్టెలను నగర నిషా విభాగంవారు పట్టుకున్నారు. దర్యాప్తు జరుగుతోంది.

కొత్త డిగ్రీ కళాశాలలు

తెలంగాణా విద్యార్థుల విమర్శ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 6 : డిగ్రీ కళాశాలలు ఎక్కువగా నెలకొల్పరాదని గవర్నర్ సలహాదారు శ్రీ హెచ్.సి.నరీన్ తీసుకున్న నిర్ణయాన్ని, తెలంగాణా విద్యార్థి సంఘర్ష సమితి నిన్న ఏర్పాటు చేసిన సమావేశంలో వ్యక్తం చేయటం జరిగింది.

తెలంగాణా, ఆంధ్రతోసరిసమానస్థాయిలో లేదని శ్రీ బి. కిషన్‌లాల్ ప్రతిపాదించిన ఒక తీర్మానంలో నూరించబడింది.

తెలంగాణాలోని తొమ్మిది జిల్లాలలోను మరో 18 డిగ్రీ కళాశాలను వెంటనే తెరవాలని యీ తీర్మానం, ప్రభుత్వాన్ని కోరింది.

ఇంటర్ విద్యార్థుల కోర్కె

ఇది యిలావుండగా ఇంటర్ మీడియట్ విద్యార్థులు జరిపిన యింకొక సమ

టెండరు నోటీసు

తూర్పుగోదావరిజిల్లా కోఆపరేటివ్‌మార్కెటింగ్ సొసైటీకి ఈ జిల్లాలో సంఘములు గల అన్ని గ్రామాలకు ఆంధ్రరాష్ట్రములోనున్న పంచదార ఫ్యాక్టరీల నుండి పంచదార రోడ్డురవాణా చేయుటకుగాను లెవ్వరు ముందు, డ్యూటీపెడ్ (ట్యాక్సుపోర్టు కాంట్రాక్టర్లు వద్ద నుండి లేదా 11—8—73 సం.రం. తారీఖున ఉదయం 11 గంటలకు లోపున ఈ దిగువ వంతులు చేసిన వారికి సీల్డు టెండర్లు తీసుకోబడును.

1. పదరు సీల్డు టెండర్లు 11—8—73 సం.రం. లేదా ఉదయం 11 గంటలు దాటిన తదుపరి తీసుకోబడవు.
2. పదరు సీల్డు టెండర్లు ఈ దిగువ వంతులకు చేసిన వారికే టెండర్లు సమక్షమున తెరువబడును.
3. ప్రతి ఒక్క టెండరుతో తమచే సమర్పింపబడు టెండర్లలో ఈ దిగువ మాచించిన ప్రకారం ఫ్యాక్టరీ నుండి సంఘ గ్రామాలకు ఎగుమతి, దిగుమతి మరియు ఇతర డ్యూటీలతో మరి కిలోమీటరు ఒక్కంటికి అన్ను 1కి తమ యొక్క రేటు ఉదహరించవలెను.

దూరము	అన్ను 1కి కిలోమీటరుకు రేటు
1 నుండి 10 కిలోమీటర్లు.	
10 నుండి 40 కిలోమీటర్లు.	
40 కిలోమీటర్లు పైన.	

4. టెండరు సమర్పించిన ప్రతి ఒక్క టెండరుతో తమచే సమర్పింపబడు టెండరులో రు 1000 సొమ్ము, డిమాండు డ్రాఫ్టు ద్వారాగాని, నగదు రూపములోగాని పై తేదీలోగా సంఘ కార్యాలయములో చెల్లించిరశీదు టెండరులో పంపవలెను. టెండరు ఆమోదింపబడిన తేదీలోగాయితు 10 దినములలోగా రు 2000 చెల్లించవలెను
5. ఈ టెండరులోని షరతులకు తదితర నిర్వహణకు ఈ దిగువ వంతకము చేసిన వారికి గలవు.
6. టెండరుకు సంబంధించిన షెడ్యూలు ఇతర విషయములు వివరములు మరియు షరతులు ఈ సంఘ కార్యాలయము నుండి సంఘము పనివేళలు కాలములో రు 5 చెల్లించి మీదట పొందవచ్చును.

(సం) Ch.V.R. ప్రసాదశర్మ,
కాకినాడ, తేది 1—8—73

MACHINERY

"హోటళ్ళు యంత్రములు ఇవ్వబడు" ప్రకటనలు ఎల్లప్పుడు లేవట్ట"యు నులభమైన నెలవారీ వాయిదాల పద్ధతులు మీదను లభించగలవు. వెల్డింగ్ (టార్చ్‌ఫర్నిర్మర్లు, లేతులు, పెంటింగ్, బాండ్‌సి మెనులు-ఇస్త్రీ మైనవి! సరసమైనవి!! వేలాది సంఖ్యలో దక్షిణభారతంలో పనిచేస్తున్నాయి. 5 సిండ్రోమో. వెంటనే డెలివరీ చేయబడును. 'Modi' 28/E. PostOfficeSt. Madras1

వేలము అమ్మకము

ఫ్రెడ్ మరియు నాన్—ఫ్రెడ్ స్క్రాప్, రాజాకట్టింగులు. ఉపయోగములేని రోలింగ్ స్టాకు, పిపాలు ఎగ్రా ఇ.ఎస్.డి./ఎం.ఎస్.డి., టి.ఎం.సి. తిరుచ్చి వద్ద 16—8—73 తేది ఉ. 9 గంటలకును, మెకానికల్ & జనరల్ స్టోర్స్ డిపో, ఆళ్వకుర్రం, మైసూరు సౌత్ వద్ద 22—8—73 తేదీనాడును, మరియు టి.ఎస్.డి., సెరంబూరు, దక్షిణ రైల్వే వద్ద 29—8—73 తేదీనాడును చంద్రమణి & కంపెనీ, మద్రాసు—1 వారిచే వేలం ద్వారా అమ్మబడును. (ఫోన్: 21276)

కనబడుటలేదు

ప్రియుమైన సూర్యదేవర వరసింహారావు బావ గారికి మీకుటుంబ సమస్యలు చాలవరకు పరిష్కరించబడినవి. ఇంట్లో మీరు కనబడ నందువలన చాలా బాధలో ఉన్నారు. కాబట్టి మీరు తక్షణమే వచ్చి వారిని దక్కించుకోవ వలయును. ఇట్లు మీ బావమరిది,

వి. కె. వరసింహారావు
చేబ్రోలు (గుంటూరుజిల్లా)

జ్యోతిషము

రావోరు 12 వెలల అభివృద్ధి

ఒక కార్డుపై మీ పేరు, తండ్రి పేరు ఒక పండు పేరు, సమీపరు వయస్సు, పీ అడ్రసు, పంపి, మీ వంశ తరతరాలవారి పేర్లున్న కేరళ జ్యోతిషము ప్రకారం వ్యాపారం, వృత్తి, ఉద్యోగం, ఆరోగ్యం, లాటరీ, డబ అభివృద్ధి వగైరా వివరములు, వెలవారీగా వ్రాసి పి. పి. చేయబడును. వార్షిక రు. 2.40. ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన ఎం. శాస్త్రి, బి. ఎ. జ్యోతిష పండితులు, పాత్రూరుపేట, గుంటూరు1(ఎ.పి

వెంటనే చేరండి

తేది 21-8-73 నుండి తరగతులు ప్రారంభము

కాలేజి ఆపెండెన్సు లేదు. పయోపరిమితి లేదు.

మంచి ఫలితము — చక్కని అవకాశము

1. శ్రీ వెంకటేశ్వర ఎ.ఎ. —1974
యే యూనివర్శిటికి చెందిన డిగ్రీ హోల్డర్లయిన అర్హులు.
2. రాంచి ఎం.ఎ. (ఒక సిట్టింగ్) — 1974
ఏ యూనివర్శిటికి చెందిన డిగ్రీహోల్డర్లయిన అనుమతింపబడుదురు.
3. బీహార్ ఎల్.ఎల్.బి.—1974
ఏ యూనివర్శిటికి చెందిన డిగ్రీహోల్డర్లయిన అర్హులు.
4. బీహార్ యూనివర్శిటి — బి.ఏ., బి.కాం. — ఏప్రిల్ 1974
ప్రైవేటు విద్యార్థులు ఎస్. ఎస్. ఎల్. సి. లేక పి. యు. సి. పాసైనవారు అనుమతింపబడుదురు.
5. తిరుపతి యూనివర్శిటి — బి.ఏ. & బి.కాం.—ఏప్రిల్ 1974
ఏ యూనివర్శిటీనుండిగాని పి. యు. సి. పాసైనవారు అర్హులు.
6. భోపాల్ — ఢిల్లీ పి.యు.సి. — ఏప్రిల్ 1974
ఎస్.ఎస్.ఎల్.సి. 10వ తరగతివరీక్ష ఉత్తీర్ణులైనవారు&తప్పినవారు అర్హులు.
7. ఢిల్లీ కామ్. యూనివర్శిటి — డి.కామ్., బి.కామ్. — 1974
పి. యు. సి. లేక ఎస్. ఎస్. ఎల్. సి. పరీక్ష ఉత్తీర్ణులైన విద్యార్థులు అనుమతింపబడుదురు. బీహార్, తిరుపతి ఢిల్లీ కాం. యూనివర్శిటీలు చట్టపూర్వక మైనవి మరియు రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వములచే ఆమోదించబడినవి.
8. మద్రాసు, మధురై & ఆంధ్ర మెట్రిక్.
లోగడ స్కూలు విద్య అవసరంలేదు.
9. XI స్టాండర్డు ఎస్.ఎస్.ఎల్.సి. అక్టోబరు 1973&మార్చి 1974
ఇ. ఎస్. ఎల్. సి. లేక 3 ఫారం పాసైనవారు అర్హులు.
10. సర్వీస్ కమిషన్ 11. తమిళ విద్యాస్ 12. పోపర్ సీట్
13. అకౌంటెన్సీ 14. పి. యు. సి. 15. హోమియోపతి
సమర్థవంతమైన పోస్టల్ ట్యూషన్. నిక్కచ్చి తక్కువ ఫీజు.
గ్యారంటి సర్టిఫికేటు జారీ చేయబడును.
పూర్తి వివరములకు 25 పైసల స్టాంపులతో దరఖాస్తు చేయవలెను.

శ్రీమురుగన్ ట్యుటోరియల్ ఇన్‌స్టిట్యూట్
(స్థాపితం 21—3—52. గవర్నమెంటు రిజిస్ట్రేషన్ నెం. 3072)
రిషివంద్యం — S. O. S. A. జిల్లా — మద్రాసు రాష్ట్రం.

మా బ్రాంచిలు : మలేషియా, సిలోన్, ద. ఆఫ్రికా & మురిషస్.

Sathyam

ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలెక్ట్రిసిటీ బోర్డు

టెండరు నోటీసు 1/73-74

ఈ క్రింద వివరింపబడిన పనులకు యీ క్రింది వంతకముదారునిచే సీలు చేసిన టెండర్లు కోరబడుచున్నవి.

టెండరు నెం.	షెడ్యూలు ఖరీదు రు.	షెడ్యూలు ఖరీదు పై.	పని వివరము	పనులు నెమ్మదిగా	టెండరు షెడ్యూలు అమ్మబడు కాలము	టెండరు షెడ్యూలు అందుకొను ఆఖరు తేది	తెరువబడు తేదీ
1/73-74	5—15		నిర్మాణము ఎస్. ఎస్. నందు కొత్తగానిర్మించబడిన సైడింగ్ 'F' పైన పునివాసగృహములకు గల ఎలెక్ట్రిఫికేషన్ యేర్పాటు చేయుట.	3 నెలలు	13—8—73 నుండి 27—8—73 వరకు	28—8—73 సా. 3 గంటలు.	28—8—73 సాయం సా. 4 గంటలు.
2/73-74	10—30		నిర్మాణము సబ్‌స్టేషన్ ఆవరణలో గల నివాస గృహములకు రోడ్డు యేర్పాటుచేయుట.	రు. 12300	—డిటో—	—డిటో—	—డిటో—
3/73-74	5—15		నిర్మాణము సబ్‌స్టేషన్ వద్ద కొత్తగా నిర్మించబడిన 'F' పైన నివాస గృహములకు నీరు & కాలువల నిర్మాణము చేయుట.	రు. 9370	—డిటో—	—డిటో—	—డిటో—

పూర్తి వివరములలోగల టెండరు స్పెసిఫికేషనులు పొందగోరువారు, పైన తెలుపబడిన టెండరు షెడ్యూలు ఖరీదును— ఒక్కొక్క టెండరు షెడ్యూలు ఖరీదు మనియార్డరుగా తేది లోపుగా ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు. టి. ఎల్. పి., ఏ. పి. ఎస్. ఇ బోర్డు, ఇన్నీపేట్, నెల్లూరు, ఆంధ్రప్రదేశ్ వారికి చెల్లించి, పొందవచ్చును.

(కె. వి. రంగయ్య)
ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు.
టి. ఎల్. పి. డివిజన్ (నెల్లూరు.

సమ్మెదారులకు రాజస్థాన్ ముఖ్యమంత్రి హెచ్చరిక

జైపూర్, ఆగస్టు 6 : సమ్మె చేస్తున్న ప్రభుత్వోద్యోగులకు, రాజస్థాన్ ప్రభుత్వానికి మధ్య ఏర్పడిన ప్రతిష్టంభనను తొలగించటానికి గ్రామ కొత్తగా జరుపబడిన కృషి సఫలం కాలేదు. సమ్మెదారుల స్థానే కొత్తవారిని నేమకుంటానని ముఖ్యమంత్రి జెదిరిస్తూ వుండగా, సంయుక్త కార్యాచరణ సంఘం, యీ యత్నాన్ని భగ్నంచేసి, పూర్తి సమ్మె కొనసాగించటానికి ప్రతిజ్ఞ చేస్తున్నది.

కాంగ్రెస్ శాసనసభ్యుడు, శ్రీ మోహన్ వంగాని, భారత జాతీయ కాంగ్రెస్ యూనియన్ కాంగ్రెస్ రాష్ట్రశాఖ అధ్యక్షుడు శ్రీ దామోదర్ మధుర్య సాగించిన మధ్యవర్తిత్వపు కృషి విఫలం కావటంలో ముఖ్యమంత్రియొక్క యీ ప్రకటన, దానికి సమాధానము వెలువడ్డాయి.

ముఖ్యమంత్రి శ్రీ బర్కతుల్లాఖాన్, తరువాత విలేకరులతో మాట్లాడుతూ, చర్చలకు గల అవకాశాలను అనంతంగా పొడుగిస్తూ, ప్రజలు బాధలకు గురికావటానికి అనుమతించటానికి వీల్లేదని తెలియజేశారు.

గడువు— ఆగస్టు 6 లోగా తిరిగి పనిలో చేరేవారికి పూర్తి రక్షణ వుంటుందని ముఖ్యమంత్రి వాగ్దానం చేశారు. ఈ గడువును పొడిగించవచ్చునని గూడా ఆయన సూచించారు.

'అదే అదురే' హిందీ నాటకానికి రు. 10 వేలు బహుమతి

న్యూఢిల్లీ, ఆగస్టు 6: భారతీయ భాషల్లో ఉత్తమ నాటకానికి సంగీత కళా మందిర్‌వారు ప్రకటించిన రు. 10 వేల బహుమతి శ్రీ మోహన్ రాకేష్ వ్రాసిన హిందీ నాటకం 'అదే అధురే'కు లభించింది. 1966 నుండి 1971 వరకూ 12 భాషలో ప్రచురించబడిన అనేక నాటకాలను పరిశీలించిన మీదట న్యాయమూర్తులు ఈ నిర్ణయం చేశారు.

బాంగ్లాలోని తన జాతీయులను తీసుకొనక పోవడం పాకిస్తాన్ చట్టానికి విరుద్ధం: హాక్సర్

న్యూఢిల్లీ, ఆగస్టు 6 బాంగ్లాదేశ్‌లోని పాకిస్తాన్ జాతీయులను స్వీకరించడానికి పాకిస్తాన్ వెనుకాడడం ఆ రాజ్యం చట్టానికే కాక పౌరవర్గాలకు సంబంధించి సర్వత్రా ఆమోదింపబడిన నైతిక ధర్మ సూత్రాలకే విరుద్ధమని శ్రీ పి. ఎన్. హాక్సర్ నిన్న ఇక్కడ పేర్కొన్నారు.

ఇటీవల రావల్పిండిలో జరిగిన అధికార స్థాయి చర్చలలో భారత ప్రతినిధివర్గం నాయకునిగా పాల్గొనివచ్చిన శ్రీ హాక్సర్ ఆకాశవాణిలో గోష్ఠి జరుపుతూ బాంగ్లాదేశ్‌లోని పాకిస్తానీలు పాక్ చట్టం ప్రకారమే పాకిస్తానీలని వక్కాణించారు.

లండన్‌లోని, టెహరాన్‌లోని, ఇతర ప్రాంతాలలోని పాకిస్తానీలకు వీరికి జేదమే లేదని, వారు స్వస్థలానికి తిరిగి వెళ్ళేపక్కు కలిగివున్నారని శ్రీ హాక్సర్ వివరం చేశారు.

న్యాయ రక్షణను కొందరు యుద్ధ ఖైదీలను బాంగ్లాదేశ్ విచారించడం సబబేనని అంతర్జాతీయ జూరిస్టుల సంఘం కూడా చెప్పివున్నట్లు, ఆయన ఒక ప్రశ్నకు జవాబిచ్చారు.

రావల్పిండి చర్చలపై ఆయన ఇంకా యిలా వివరించారు:

ప్రస్తుతానికి యుద్ధ ఖైదీల విచారణను నిలిపివుంచరాదా అని పాకిస్తాన్ ప్రతినిధి వర్గం వాదించింది. బాంగ్లాలోని పాకిస్తానీ జాతీయుల విషయంలో న్యాయశాస్త్రం ప్రక్కకు నెట్టి ఎంతమందిని స్వీకరించవచ్చు అన్న విషయంపై ఒక సమాధానానికి రాకూడదా అని కూడా అడిగింది.

"ఈ విషయాలు బాంగ్లాదేశ్ పరిశీలనకు పెట్టుతామని చెప్పాను."

ఆగస్టు 18 నుంచి న్యూఢిల్లీలో కొనసాగే చర్చలపట్ల శ్రీ హాక్సర్ ఆశాభావం వెల్లడిచేస్తూ, ఒక పరిష్కారం సాధ్యం కావచ్చునన్నారు. న్యూఢిల్లీకి వచ్చేముందు ఒక సమాధాన వైఖరికి రావడం అవసరమని పాక్ ప్రతినిధివర్గానికి తాము చెప్పివున్నా మన్నారు.

203 మంది బెంగాలీలను విచారణకు పెట్టుతామని పాకిస్తాన్ బెదరించడం ప్రతీకార చర్యగా శ్రీ హాక్సర్ అభివర్ణించారు.

సిమ్లా పథకంలోనేమి, తదనంతరమేమి పాకిస్తాన్ మాటకు భారత్ చాలా చాలా ఇచ్చి పోయిందని కొన్ని వర్గాలు భావిస్తున్నట్లు శ్రీ హాక్సర్‌తో గోష్ఠి జరిపిన వ్యక్తి అన్నారు.

సిమ్లా ఒప్పందాన్ని విజయంగా కాని, పరాజయంగాకాని, సరాజితులపై పరిష్కారం విధంగాగాని పరిగణించరాదని శ్రీ హాక్సర్ జవాబిచ్చారు. ఒక వెంట యుద్ధ ప్రమాదాలను ఎదుర్కోడానికి సిద్ధంగా వుంటూ వేరొక వెంట శాంతికి అవకాశం యివ్వడం ఎలా అనేది సిమ్లా ఒప్పందం చేసి చూపినట్లు ఆయన వ్యాఖ్యానించారు.

అనంతపురంజిల్లా అంతటా వర్షాలు

అనంతపురం, ఆగస్టు 6 : గుంతకల్లు, కదిరి, ధర్మవరం, జిల్లాలోని, తదితర ప్రదేశాలలో వరాలు పడినట్లు అక్కడకు అందిన వార్తలనుబట్టి తెలుస్తున్నది. కదిరిలో ఈ సీజనుకు అత్యధిక వర్షం కురిసింది.

జిల్లాలో కొబ్బరితోట్ల చెరువులు కూడా వానలవల్ల నీటితో నిండుతున్నట్లు తెలుస్తున్నది. మంచినీటికి పథకగ్రామానికి ఏర్పడి వున్న కొరత ఈ వర్షాలవల్ల కొంత తగ్గవచ్చునని ప్రజలు అనుకుంటున్నారు. [స్వ. ప.]

ఆంధ్ర బాలానంద సంఘం కథల పోటీలు

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాదు, ఆగస్టు 6: ఆంధ్ర బాలానంద సంఘంవారు నారాయణగూడా లోని బాలానందం హాల్లో జూలై 29న కథ చెప్పే పిల్లలకు పోటీలు పెట్టారు. చిన్నపిల్లల పోటీలలో ఇ. ఎ. పూర్ణకు, పెద్ద పిల్లల్లో ఎ. శ్రీధరరావుకు మొదటి బహుమానం వచ్చింది. చిన్నపిల్లల్లో రెండవ బహుమానం పి.వి.రాఘవరావుకు, పెద్దపిల్లల్లో ఎ.సత్య వతికి వచ్చాయి.

శ్రీ ఇనుకవల్లి దక్షిణామూర్తి అధ్యక్షత వహించారు. శ్రీ న్యాయపతి రాఘవరావు పలు ఏయ వాక్యాలు చెప్పారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
ప్రకటన
మొహతిమీమ్ అబ్కారీ కార్యాలయం
జిల్లా నిజామాబాదు

నెం. 6090/73/C3 తేది 19.7.73

ఈ జిల్లా 1973—74 (1383 ఫస్లీ) అబ్కారీ కల్లు మరియు సారాయి దుకాణములు వారాజులు తేది 1—9—1973 నుండి 7—9—1973 వరకు టెండర్ బోర్డ్ నిజామాబాదులో జరుగగలవు. వారాజులలో పాల్గొనదలచిన సభ్యులు మొహతిమీమ్, అబ్కారీ కార్యాలయము నుండి తమకు కావలసిన వివరములు తెలిసికొనవచ్చును.

మొహతిమీమ్ అబ్కారీ,
జిల్లా నిజామాబాదు.

Grams: Operation Phone: 702

ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలెక్ట్రిసిటి బోర్డు
సూపరింటెండింగ్ ఇంజనీర్ వారి కార్యాలయం
అవరేషన్ సర్కిల్, రాజమండ్రి 533101
సామగ్రి అమ్మకము - టెండరు నోటీసు

ఈ క్రింద వివరించిన సామగ్రిని "దుర్గాతథస్థితిలో", విక్రయింపబడుతుంది. ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలెక్ట్రిసిటీ బోర్డు తరపున యీ క్రింది వంతకదారునికే అమ్మజూపబడుచున్నవి. ఇందునిమిత్తం ట్రిప్లికేట్‌లో సీలుచేసిన టెండర్లను యీ క్రింది తెలిపిన తేది, సమయములోగా చేరునట్లు కోరబడుచున్నవి.

స్పెసిఫికేషన్ నెంబరు	వివరములు	పరిమాణం	టెండర్లు స్వీకరించు ఆఖరు తేది, సమయం	టెండర్లు తెరువు తేదీ, సమయం
A-9/73	వివిధ కెపాసిటీలలో గల 11 కె.వి/3.3 కె.వి/400 వోల్ట్స్— డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్లు	5 నెంబరు	20—9—73 సా. 3గంటలకు	—డిటో—
A-10/73	ఒక్కొక్కటి 40—45 గాలన్ల కెపాసిటీ గల ట్రాన్స్‌ఫార్మర్ ఆయిల్ డ్రమ్ములు —ఖాళీవి.	600 నెంబరులో	—డిటో—	—డిటో—

పై సామగ్రికి సంబంధించిన పూర్తి వివరములతో కూడిన స్పెసిఫికేషన్ కాపీలను మరియు అమ్మకపు షరతులు నిబంధనలను, ఒక్కొక్క టెండరుకు రు 5.15 పైసల వంతున చెల్లించి యీ క్రింది వంతకదారులని అధికారులనుండి పొందవచ్చును. ఈ రసీదుపై క్రాస్ చేసిన డిమాండు డ్రాఫ్టు రూపంలో 'స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఇన్నీపేట, రాజమండ్రి మీద పే అకౌంటెంట్ — ఎక్సిక్యూటివ్, ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలెక్ట్రిసిటీ బోర్డు' రాజమండ్రి వారి పేర్న డ్రా చేయవలెను. ఇతర విధములైన చెల్లింపులు ఆమోదింపబడవు. టెండరు స్పెసిఫికేషన్ కొరకు ఒక పర్యాయం రుసుం చెల్లించిన దరిమిలా ఆ డబ్బు ఎట్టి పరిస్థితులలో తిరిగి యివ్వబడదు. స్పెసిఫికేషనులు కొనుగోలు చేయని వ్యక్తులనుండి, స్పెసిఫికేషన్‌ల బరీదు తీసుకోబడదు. పోస్టల్ జాప్యములకు ఈ డిపార్టుమెంటుకు ఎట్టి బాధ్యత ఉండదు. పై తెలిపిన వివరాలను సంబంధము మార్చు చేయుటకు లేక ఏ కారణం వివరించకుండాగనే ఏ టెండరునైనను లేక అన్ని టెండర్లను నిరాకరించుటకు యీ క్రింది వంతకదారునికి హక్కు గలదు.

(సం.) కె. గౌరీశంకర్,
సూపరింటెండింగ్ ఇంజనీర్, అవరేషన్ సర్కిల్,
రాజమండ్రి — 533101.

రాజమండ్రి
తేది 26—7—73

భూసంస్కరణల నిలుపుదల: వ్యవసాయదార్లసమాఖ్య విజ్ఞప్తి

బెంగుళూరు, ఆగస్టు 6: కమతాల పరిమితులను తగ్గించి చేస్తున్న భూసంస్కరణల చట్టములను రెండేండ్ల పాటు నిలిపివుంచి, పెద్ద రైతులు ఆధునిక వ్యవసాయ పద్ధతులను అనుసరించడం ద్వారా అధిక కోత్పత్తికి దోహదం చేసేందుకు అవకాశ మివ్వాలని భారతీయ వ్యవసాయదారుల సమాఖ్య కేంద్ర ప్రభుత్వానికి నేడొక విజ్ఞప్తి చేసింది.

సమాఖ్య ప్రధానకార్యదర్శి శ్రీ ఎన్. కె. గణపయ్య పత్రికా గోష్ఠిలో మాట్లాడుతూ రానున్న కొద్ది సంవత్సరాలలోనూ ఆహార ధాన్యాలు ముఖ్యంగా ఎరి అధికోత్పత్తికి వీలయిన చర్యలన్నీ తీసుకొని పట్టలో, బియ్యం వాడకం చేసే ప్రజలు పప్పులు ఉండవలసి వస్తుందని హెచ్చరించారు. బియ్యం వాడకందారుల జనాభా పెరిగిపోతున్నది గాని వరి ఉత్పత్తి మాత్రం అలాగే ఉండిపోవడం లేదా తగ్గిపోవడం జరుగుతోందని వివరించారు.

"రైతులు తప్పక ఎక్కువ పండిస్తారు. కాని వారి వంటకు తగిన ధర రాబట్టుకోవాలి. పెట్టుబడులు సహాయంగా అందాలి. కనుక ప్రభుత్వం సేకరణ ధరను క్వింటాల్ 1 కి రు. 90 నుంచి రు. 100 వరకు నిర్ణయించాలి. అలాగే గోధుమ ధరను కూడా రు. 76 నుంచి రు. 105 వరకు పెంచాలి. దిగుమతి అయ్యే గోధుమకు రు. 124 చెల్లించడానికి ప్రభుత్వం సిద్ధపడుతున్నది. దాని మన రైతులకు రు. 105 కూడా ఇవ్వదలచలేదు. కనుక ఎక్కువ ధర నిర్ణయిస్తే ఇప్పుడు కూడా రైతులు 20 లక్షల టన్నుల సరుకును విడుదల చేయడానికి సిద్ధంగా వున్నారు."

"రైతులు తమ పంటను తామే విని యోగించుకునే కొన్ని అమ్మకపు కేంద్రాలు ద్వారా అమ్మడానికి ప్రభుత్వం అనుమతించాలి.

మాజీకేంద్రమంత్రి శ్రీ సి. ఎం. పుణాచా, మాజీ మైసూరు మంత్రి శ్రీ వీరన్నగౌడ మాట్లాడుతూ ఆహార ధాన్యం ఉత్పత్తి ధరల నిర్ణయానికి ప్రభుత్వం నిపుణుల సంఘాన్ని చేయాలని సూచించారు.

రాగులు, జొన్నల టోకు వ్యాపారాన్ని రాష్ట్రప్రభుత్వం స్వాధీనం చేసుకునే ప్రయత్నాన్ని సమాఖ్య మైసూరు శాఖ అధ్యక్షులు వ్యతిరేకించారు.

రాష్ట్రసాధనకు ఐక్యకృషి

కాంగ్రెసు నాయకులకు శ్రీ జి. సి కొండయ్య విజ్ఞప్తి

నెల్లూరు, ఆగస్టు 6: ప్రత్యేకరాష్ట్రం సాధించేందుకు చిత్తశుద్ధి చేయాలని ప్రత్యేక రాష్ట్రవాద కాంగ్రెస్ నాయకుడు శ్రీ బి. వి. సుబ్బారెడ్డికి, కాంగ్రెస్‌కార్యాచరణసంఘానికి వ్రాసిన లేఖలు జై ఆంధ్రఫ్రంట్ ఉపాధ్యక్షుడు శ్రీ జి. సి. కొండయ్య విజ్ఞప్తి చేశారు. ఆగస్టు 15నుండి వారం రోజులపాటు జై ఆంధ్రఫ్రంట్ నడపబోతున్న ఆందోళన కార్యక్రమానికి, 22 వ తేదీన జరుగు నిశ్చయించిన ఆంధ్ర బంద్‌కు తోడ్పడ ఫలసించిగా శ్రీ బి. వి. సుబ్బారెడ్డికి ఆయన ప్రత్యేకంగా విజ్ఞప్తి చేశారు. (స్వ. వి.)

జింఖానా రేసులవాయిదా

మద్రాసు, ఆగస్టు 6: నిన్న ప్రారంభం కావలసిన గిండి జింఖానారేసులు వర్షంవల్ల ఆగిపోయాయి. నిన్నటికి ప్రకటించిన కార్యక్రమమే ఆగస్టు 11 వ తేదీ శనివారం నాడు పాటించబడుతుంది. ఆగస్టు 12 ఆదివారంనాడు కూడా రేసులు వుంటాయి.

ఉస్మానియా విశ్వవిద్యాలయ సెనేటు సభ్యులు

హైదరాబాదు, ఆగస్టు 6 : ఉస్మానియా విశ్వవిద్యాలయం సెనేటుకు రిజిస్టర్డ్ పట్టభద్రుల నియోజక వర్గం నుండి ఈ క్రింది ఇరవైమంది ఎన్నుకోబడినట్లు విశ్వవిద్యాలయం ప్రకటించింది.

వారు :శీయుతులు కె. వీరారెడ్డి, డాక్టర్ పి.గోపాల్‌కిషన్, సర్వశ్రీ బి.శ్రీనివాసరావు, కె.జయశంకర్, పి.విశ్వనాథం, డి.మరేందర్ రావు, ఎ.నరసింహారెడ్డి, సి.మధుసూదనరెడ్డి, ఏ.చక్రపాణి, ఎస్.ప్రభాకర్, డాక్టర్ జి. భరత్‌రెడ్డి, డాక్టర్ సయ్యద్ అబ్దుల్‌మన్నన్, బంగారు లక్ష్మన్, ఎస్.సత్యనారాయణ, వెంకట్రావు, బిలోలికర్, కె.శేషగిరిరావు, పి.వి. రంగారావు, డి.నిరంజన్‌రావు, డాక్టర్ ఎస్. అక్తర్ అహ్మద్, సి.బి.శ్రీనివాసరావు.

పోలీసువాన్‌లో బియ్యం దొంగ రవాణా

కోయంబత్తూరు, ఆగస్టు 6: తమిళనాడునుండి కేరళకు దొంగచాటుగా బియ్యం చేరవేయటానికి ప్రయత్నించారనే కారణంపై తమిళనాడు పోలీసులు నిన్న కేరళ పోలీసుకు చెందిన ఒక జీప్‌ఇన్‌స్పెక్టరునూ, ఇద్దరు హెడ్‌కానిస్టేబుళ్ళనూ, అరెస్టుచేశారు.

తమిళనాడు, కేరళ సరిహద్దులపై గల మదుక్కరై వద్ద స్థానిక పోలీసులు కేరళ పోలీస్‌కక్షూన్ని ఆపి సోదాచేయగా అందులో 8 బస్తాల బియ్యం కనిపించిందనీ, వెంటనే వారు ఆ శకటాన్ని స్వాధీనం చేసుకొని అందులో వెళ్తున్న ముగురు కేరళ పోలీసు ఉద్యోగులనూ అరెస్ట్ చేశారనీ ఇక్కడి అధికారవర్గాలు వెల్లడించాయి.

బెర్లిన్‌లో యువజన విద్యార్థి ఉత్సవాలు

బెర్లిన్, ఆగస్టు 6 : సామ్రాజ్యవాద వ్యతిరేక పవిత్రీకరణకు, శాంతికి, స్నేహానికి కృషిచేసే యువజన, విద్యార్థి దశను అంతర్జాతీయ ఉత్సవం సాటిలేనివిధంగా నిజయవంత మయిందని అంతర్జాతీయ సన్నాహక సంఘంయొక్క శాశ్వతసమితి సమన్వయకార్యదర్శి డామిక్‌విడల్ నిన్న ఇక్కడ పశ్చిమజర్మనీగోష్ఠితో వెల్లడించారు. 25 నుంచి 46 వరకు ప్రతినిధులు, అతిథులు 140 దేశాల నుంచివచ్చి ఈ ఉత్సవాలలో పాల్గొన్నారు. వారు 1700 రాజకీయ, కార్మిక, క్రీడా తదితర సంస్థలకు చెందినవారు.

దాదాపు 50 లక్షలమంది ప్రజలు 1542 రాజకీయ, సాంస్కృతిక, క్రీడా ప్రదర్శనలు పోటీలను తిలకించారు.

ఆంధ్రప్రదేశ్‌లో దొంగ నిల్వల స్వాధీనానికి ఉద్యోగులకు అదనపు అధికారం

హైదరాబాదు, ఆగస్టు 6: 1964లో జారీ అయిన ఆంధ్రప్రదేశ్ ఆహార ధాన్యాల వ్యాపారుల లైసెన్సింగ్ ఉత్తర్వును, అందుకు సంబంధించిన నిబంధనలను తప్పి నడిచినవారి వద్దగల ఆహార ధాన్యాలను స్వాధీనం చేసుకునేందుకు వీలుగా సవరించడం జరిగింది.

ఈ సవరణ ననుసరించి ఆహార ధాన్యాలతో పాటు వాటిని దాచడానికి, లేదా రవాణా చేయడానికి ఉపయోగించబడిన సంచులు వగైరాలను, ఎద్దులు, బండ్లు, పడవలు మొదలైనవాటిని కూడా స్వాధీనం చేసుకునేందుకు అధికారులకు ఈ సవరణవల్ల అధికారం లభిస్తుంది. తదుపరి ఇలా స్వాధీనపరచు మన్నవాటిని కోర్టులోనో, కలక్టరుముందో హాజరు పరచేందుకు తీసుకునే అధికారం కూడా ఈ సవరణవల్ల వారికి లభిస్తోంది.

మైలవరం పంచాయతి సమితి వేలం అమ్మకము

పైలవరం పంచాయితీ సమితిలో వడువబడిన వడ్రంగము కమ్మరము పైకిలుస్టాండు క్యారియర్లు తయారు చేయు, కేంద్రములు మిషనరీ చేతివనిముట్లు, తేది 27—8—73 మధ్యాహ్నం 3 గంటలకు పంచాయితీ సమితి (టావెలర్సు) బంగళాలో చేయబడును.

ఈ వేంపాటలో పాల్గొనగోరు వారు వేలం సమయంలో 100 రూపాయిలు (అక్షరాల వందరూపాయిలు) డిపాజిట్టుగా చెల్లించవలసి యుంటుంది. వారు అప్పీను పనిచేసే ఏరోజైనా ముందుగా అనుమతి తీసుకొని పైలవరం (టావెలర్సు) బంగళాలో భద్రపరువబడిన పనిముట్లను తనికీ చేసుకొనవచ్చును. వేలములో ఎక్కువ మొత్తమునకు పాట పాడుకొను వ్యక్తి పాటమొత్తములో నగము మొత్తాన్ని అక్కడికక్కడే చెల్లించి మిగతా మొత్తాన్ని, సరుకు డెలివరీ తీసుకొన్నరోజున చెల్లించవలసి యుంటుంది. పాటదారు వారము రోజుల లోగా మిగిలిన మొత్తం చెల్లించి మన్నువులు తీసికొనివెళ్ళవలెను. పాటను ఇరారుచేయు హక్కు వేలము చేయు అధికారుల నిర్ణయములో కూడి యున్నది.

బ్లాక్ డెవలప్‌మెంట్ ఆఫీసరు,
పంచాయతి సమితి, పైలవరం, కృష్ణా జిల్లా.

వేలం నోటీసు

ది తూర్పు గోదావరి జిల్లా కోఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ లిమిటెడ్, నెం. బి. 620రు, కాకినాడవారితాలూకు ADP747 నెంబరు గల 1970 సం.రంలో ఖరీదు చేయబడిన ఎంబాసిడర్‌కారు 11—8—1973 సం.రం తేది మధ్యాహ్నము 2 గంటలకు పైన సొసైటీ ఆవరణలో బహిరంగ వేలము ద్వారా విక్రయించబడును.

వేంపాటలో పాల్గొనదలచినవారు పాట పదియమునకు ముందుగా రు 1000 లు, యీ సొసైటీఆఫీసులో డిపాజిట్ కిట్టవలయును. వేంపాట ఎవరికి వేలాయనట్టబడునో వారు డిపాజిటుతోకలిపి 1/5వంతు పాట మొత్తమును వెంటనే చెల్లించవలెను. మిగిలిన మొత్తం 16—8—73 తేది లోగా చెల్లించవలెను. తేది యందు డిపాజిటు మొత్తం వెనక్కిచ

పరిమిత నియంత్రుత్వం 'ప్రచారం' ప్రమాదకరం

శ్రీ మోహన్ ధారియా హెచ్చరిక

న్యూఢిల్లీ, ఆగస్టు 6: పరిమిత నియంత్రుత్వం లేదా రక్షిత ప్రజాస్వామ్యం నెలకొనాలంటూ శ్రీ శశిభూషణ్ చేస్తున్న వాదనలను కేంద్ర ప్రణాళికా శాఖ సహాయమంత్రి శ్రీ మోహన్ ధారియా నిన్న నిశితంగా విమర్శించారు. ఈ రెండూ కూడా 'బాధాకరమయిన నియంత్రుత్వానికే' దారి తీస్తాయని హెచ్చరించారు.

చిన్నతరహా పారిశ్రామిక వేత్తలకు మార్కెటింగు సేవలగురించిన జాతీయ గోష్ఠిని ప్రారంభం చేస్తూ, శ్రీ ధారియా ప్రజాస్వామ్యం అనే చక్కని పేరుతో దానిని రక్షించదలచినట్లు నటించే శక్తుల బారినుంచి ప్రజాస్వామ్యాన్ని రక్షించ వలసి వుందని సూచించారు.

గౌరవంగాను, హుందాగాను జీవించడానికి సామాన్యునికి గల హక్కును కాపాడకుండా ప్రజాస్వామ్యాన్ని కాపాడడం వీలు పడదని అన్నారు. సమాన ప్రతిపత్తి, సమానావకాశం, సాంఘిక న్యాయం—ఈ మూడు పార్లమెంటరీ ప్రజాస్వామ్యానికి దృఢమయిన పునాదులు వేసేందుకు అవసరమయిన పరిస్థితులుగా పేర్కొన్నారు.

దారిద్ర్యం, నిరుద్యోగం నిర్మూలన, పెరుగుతున్న ధరలను అరికట్టడంలో విన్నపరిశ్రమల పాత్ర చాలా ముఖ్యమయిందిగా కొక్కి చెపుతూ ఈ మూడూ ఆర్థిక వ్యవస్థకు, ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమని తెలిపారు. ప్రజలు వాడకానికి ఉపయోగించే అత్యవసరమయిన వస్తువులను నామమాత్రమయిన లాభార్జన దృష్టిలో ఉత్పత్తి చేయాలని లఘుపరిశ్రమలను కోరారు. ప్రభుత్వం ఇందుకు బదిలు ప్రణాళికలో ఏర్పాటయిన సహకారాన్నంతా అందజేస్తుందని చెప్పారు. లఘు పరిశ్రమలు, గ్రామీణ పరిశ్రమలు పట్ల తగు శ్రద్ధ చూపాలని అన్నారు. వాటికి మార్కెట్ సౌకర్యాలు కల్పించాలని కోరారు.

లఘుపరిశ్రమల రంగానికి నష్టం కలిగించిన కొన్ని అసహ్యమయిన చర్యల విషయంలో ప్రణాళికా సంఘం వ్యవహరించవచ్చునని సూచించారు. బిస్కట్, పర్పిరుచుల తయారీ విషయంలో విదేశీ సహకారానికి అనుమతించడం జరిగిందని, ఇది లఘుపరిశ్రమల రంగానికి వదలివేయడమయిందని శ్రీ ధారియా వెల్లడించారు. విదేశీ రేడియో, ట్రాన్సిస్టరు, సిగరెట్ ఉత్పత్తిదారులకు భారత్‌లో విస్తరణ అవకాశాలు అనుమతించడంలో దేశీయ ఉత్పత్తిదారులకు నష్టం కలిగిందని వెల్లడించారు.

ఆదాయంపన్ను వివరాల దాఖలుకు ఆగస్టు 15 ఆఖరు తేదీ

న్యూఢిల్లీ, ఆగస్టు 6: 1972—73 సంవత్సరానికిగాను ఆదాయం, సంపదల వివరాలు ఆదాయంపన్ను శాఖోద్యోగులకు సమర్పించేందుకు ఆఖరుతేదీ ఆగస్టు 15 అని తెలయచేయడం జరిగింది.

ఆలస్యంగా వివరాలు దాఖలు చేసినవారు ఆలస్యమైన కాలానికి చెల్లించాల్సిన వన్నుతో పాటు 12 శాతం వడ్డీకూడా చెల్లించాల్సి వుంటుందని ఆదాయంపన్నుశాఖ ఒక పత్రికా ప్రకటనలో తెలియచేసింది.

బీహార్ మంత్రివర్గవిస్తరణ: ముఖ్యమంత్రి వివరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 6: బీహార్ మంత్రి వర్గ విస్తరణను గూర్చి ఈ నెల మూడవ వారంలో ముఖ్యమంత్రి శ్రీ అబ్దుల్‌గఫూర్ ఆలోచిస్తారు.

ఇక్కడ పత్రికలవారితో ఇష్టాగోష్ఠిగా మాట్లాడుతూ నిన్న ఆయన ఈ విషయం తెలియచేశారు.

బీహార్ పార్లమెంటు సభ్యులతోకూడా ఆయన చర్చలు జరిపారు. దుర్భిక్ష పరిస్థితిని గురించి, ఆహారకొరతను గురించి వారు చర్చించారు.

పరిపాలనా యంత్రాంగాన్ని పటిష్ఠంచేసే విషయాన్ని గురించి కూడా చర్చించామని ఆయన తెలియచేశారు.

లంచం పుచ్చుకున్న వైద్యుల పటివేత

కాకినాడ, ఆగస్టు 6: రోగులను ఆసుపత్రిలో చేర్చడానికి లంచం తీసుకున్న వైద్య దంపతులను అవినీతి నిరోధకవిభాగం అధికారులు గత శుక్రవారంనాడు ఇక్కడ అరెస్టు చేశారు. వారిద్దరూ ఇక్కడి ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్నారు. ఇద్దరు రోగులను ఆసుపత్రిలో చేర్చినందుకు భర్త రు. 200, భార్య రు. 70 లంచం తీసుకున్నారు.

నేర నిరోధక విభాగం అధికారులు వీరిని వలపన్ని పట్టుకున్నారు. వారినుండి ఆ సొమ్మునుకూడా స్వాధీనం చేసుకున్నారు.

తరువాత వారిని జామీనుపై విడుదల చేశారు.

"ఖైదీ బాబాయి"లో శోభన్‌బాబు, నర్తకి.

'మళక్కారు'

మనిషికి తన ప్రతిబింబాన్ని తను చూసుకునేప్పుడు కలిగే తృప్తి, ఆనందమూ మరొకరిని చూసినప్పుడు కలగదు. చలనచిత్రాల విషయంలోనూ ఇంతే. అవి మానవ జీవితానికి, మనిషి అనుభవాలకు, అనుభూతులకు ఎంత చేరువగా వుంటే అతని హృదయానికి అంత దగ్గిరవుతాయి. చిత్రాలలో వాస్తవికత కావాలనే వారివాదం ఇదే.

ఈ మధ్య మలయాళ చిత్ర పరిశ్రమ ఈ దిక్కుగా ఎంతో అభివృద్ధిని సాధించింది. అందుకే జాతీయ గౌరవాలను పొందగలుగుతోంది.

సినిమా

ఇలా వాస్తవికత పుట్టిపడే మంచి మలయాళ చిత్రమే 'మళక్కారు' ఈ చిత్రం మధ్య మద్రాసులో పత్రికల వారికి ప్రదర్శితమైంది.

ప్రభాకరన్, మాలతి అనే దంపతులు పిల్లలు లేక కుమిలిపోతూంటారు. చివరికి మాలతి ఆ బాధను భరించలేక శాంత అనే తన చెల్లెల్ని భర్తకిచ్చి వివాహం చేస్తుంది. శాంత తన ప్రేమను త్యాగంచేసి అక్క సంతోషంకోసం ప్రభాకరన్‌ను వివాహం చేసుకుంటుంది. చివరికి సంతానం కలుగక పోవడానికి లోపం తనలోనే వుందని తెలుసుకుని చికిత్స చేయించుకుంటాడు ప్రభాకరన్. ఆ తరువాత మాలతి గర్భిణి అవుతుంది. ప్రభాకరన్ ఆ ఆనందంలో ఆమెకు చేరువ అవుతూ శాంతకి దూరం అవుతాడు. అది భరించలేక శాంత ఆత్మహత్య చేసుకుంటుంది.

మాలతిగా దేవి (తెలుగు చిత్రాలలో కనకదుర్గ) శాంతగా శోభన (రోజా రమణి) ప్రభాకరన్‌గా మధు నటించారు. చిత్రంలో ప్రతి సన్నివేశంలోనూ వాస్తవికత రూపు కట్టింది. కనకదుర్గ, రోజారమణి, మధు చక్కగా నటించారు. మధ్య మధ్య కథతో సంబంధంలేకుండా అప్పుడప్పుడు కనిపించే మీనాక్షి పాత్రధారిణి సంజా కూడా చాలా బాగా నటించింది. దేవరాజన్ సంగీతం, ముఖ్యంగా రీ రికార్డింగ్ బాగుంది. పి. ఎన్. మీనన్ ప్రతిభావంతంగా దర్శకత్వం వహించిన ఈ చిత్ర నిర్మాత ఎన్. కె. నాయర్.

—కె.

'స్వప్నం'

అసలు కథా వస్తువులో పట్టులేకుండా ఏవో ఆకర్షణలు చొప్పిస్తున్నామనే భావంతో అనవసరమైన అట్టహాసాలు, అర్భాటాలు, సృష్టించి ప్రేక్షకులను అకట్టుకోవానికి చిత్ర నిర్మాత నేడు చేస్తున్న ప్రయత్నం నేల విడిచి చేస్తున్న సాములాంటిదే అవుతున్నది.

కథకు ప్రాముఖ్యం ఇచ్చి సహజంగాను, సింపుల్‌గాను, తీసున్నచిత్రాలు బాక్సాఫీస్‌దృష్ట్యా విజయవంతం కావటమేకాక ప్రభుత్వ అవార్డులను గూడా గెల్చుకుంటున్నాయనటానికి ముఖ్యంగా కొన్నిబెంగాలీ,మలయాళం చిత్రాలు తార్కాణం. ఈ కోవలోదే ఈమధ్య యిక్కడి ఫిల్మ్ ఛేంబర్‌లో పత్రికలవారికి ప్రదర్శించబడిన మలయాళచిత్రం 'స్వప్నం'. కని పెంచిన తండ్రికి, ప్రేమించిన ప్రియునికి దూరమై నెదతామనీ ఆయన చెప్పారు.

తన మంచితనం చేత దాపరికం లేకుండా తన పూర్వగాథను వప్పచెప్పటంచేత మరొక పురుషుని అభిమానానికి పాత్రకాగలిగిన ఒక స్త్రీ కరుణామయ గాథ స్వప్నం.

'పెద్దల' చిత్రాలలో చొప్పించేకొన్ని సన్నివేశాలతోబాటు ప్రతిధ్వనిగా ఆయా సందర్భానికి అతికిపోయేటట్లు ప్రదర్శించడంలో దర్శకుని ప్రతిభ బాగా ద్యోతకం అవుతుంది. గ్రామీణ వాతావరణము, —సగం వరకు కూలిపోయి వర్షానికి తడవకుండా కొబ్బరి ఆకులు కప్పబడిన పిట్టగోడలు,అక్కడక్కడపెచ్చులు రాలిపోయిన లోపలిగోడలు, పొరుగూరికి బయలుదేరేముందు గ్రామదేవత గుడిలో దీపారాధన చేయటము లాంటి సన్నివేశాలు అతిసహజంగా చిత్రీకరించబడినవి.

మొత్తంమీద ఒక మంచి చిత్రాన్ని చూసిన తృప్తిని 'స్వప్నం' కలిగిస్తుంది.

ప్రముఖ మళయాళ నటీనటులు మధు, సుధీర,బహదూర్,నందితప్రభృతులు నటించిన ఈ చిత్రానికి బాబూ మాటెంకోడ్ దర్శకత్వం వహించారు.

సుప్రసిద్ధ మళయాళ నవలాకారుడు కేశవదేవ్ కథను, తోప్పిల్ భాసి సంభాషణలు వ్రాశారు. సలీల్ చౌదరి సంగీతం త్రాయంగా వుంది.

—ఎస్. పి. ఏ.

అమెరికాలో తెలుగు చిత్రం షూటింగు

శ్రీనివాస ఎంటర్ ప్రైజెస్ పేరుతో ఎగుమతి దిగుమతులలాంటి అనేక వ్యాపారాలు చేస్తున్న నోరి రాజా, నోరి సమీర్‌కుమార్ సోదరులు చిత్రనిర్మాణాన్ని చేపట్టనున్నట్లు, తొలిప్రయత్నంగా శ్రీనివాస పిక్చర్స్ ఇంట నేషనల్ పతాకంక్రింద ఒక తెలుగు చిత్రాన్ని నిర్మించ దలచినట్లు శ్రీ సమీర్ కుమార్ ఈమధ్య కొక పత్రికా గోష్ఠిలో వెల్లడించారు.

సమీర్ కుమార్ అన్నయ్య శ్రీ రాజా అమెరికాలో శ్రీనివాస ఎంటర్‌ప్రైజెస్‌ను నిర్వహిస్తున్నారు.

ఈ చిత్రానికి చిల్లర భావనారాయణ సంభాషణలు వ్రాస్తున్నారని, షూటింగు కొంత అమెరికాలో, కొంత ఇక్కడ జరుగుతుందని, కృష్ణగాని, శోభన్ బాబుగానీ, నాయక పాత్రను ధరించ వచ్చునని కూడా ఆయన చెప్పారు.

శ్రీనివాస ఎంటర్ ప్రైజెస్ తరఫున అమెరికాలో హేమమాలిని బృందం నృత్య ప్రదర్శనలు నిర్వహించి తిరిగి వచ్చిన సందర్భంలో ఈ పత్రికా గోష్ఠి ఏర్పాటు చేయబడింది.

ప్లేబాక్‌గాయని శ్రీమతి సుజాత ప్రార్థన తర్వాత శ్రీ కె. ఆర్. ముంగర శ్రీ సమీర్ కుమార్‌ని పరిచయం చేశారు.

ఈ సమావేశానికి ప్రముఖ సంగీత దర్శకుడు శ్రీ రాజేశ్వరరావు అధ్యక్షత వహించారు. ధూళిపాళ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.

త్వరలోనే శ్రీ రాజేశ్వరరావు, ధూళిపాళ, భానుమతి వంటి కళాకారులను అమెరికా తీసుకు వెళ్ళ దలచు కున్నామని, అక్కడ అఖిల భారత చలన చిత్రోత్సవాన్ని ఏర్పాటు చేయ దలచుకున్నామని, దీనికి ఆయా చిత్రాలలో నటించిన నటీనటులనుకూడా తీసుకు వెడతామనీ ఆయన చెప్పారు.

తిరుపతి దేవస్థానంలో క్రొత్తపద్ధతి జమాఖర్చులు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఆగస్టు 6. తిరుమల తిరుపతి దేవస్థానంలో క్రొత్త పద్ధతి, జమా ఖర్చులు రేపటి 1వ తేదీ నుంచి, ప్రారంభించబడినవని, ఒకనెల రోజులు క్రొత్త పద్ధతి (అకౌంట్స్ మాన్యువల్) అమలు చేసి దాని తరువాత అది బాగున్నట్లయితే పాత పద్ధతికి స్వస్తి చెపుతామని దేవాదాయ ధర్మాదాయ కమీషనరు శ్రీ కొండవల్లి వాసుదేవరావు ఇవాళ చెప్పారు.

ఈ క్రొత్త పద్ధతి వలన ఎప్పటికప్పుడు వచ్చే ఆదాయం, జరిగే ఖర్చు, వస్తురూపంలో వున్న నిధి మున్నగు విషయాలు అర్థంలో ఉన్నట్లు తెలిసిపోగలవని ఆయన అన్నారు. ఈ విషయం చూసేందుకు భారత ప్రభుత్వం తరఫున ఒక ఉద్యోగి రావడం జరిగిందని ఆయన తెలిపారు.

రేపెమ్మా శాఖ కార్యదర్శి శ్రీ రావుసాహెబ్ కృష్ణస్వామి దేవాదాయశాఖ కమీషనరు శ్రీ వాసుదేవరావు రేపటి 1వ తేదీన తిరుపతి నుంచి ఇక్కడకు తిరిగివచ్చారు.

తిరుపతిలో భక్తులు చెల్లించే ముడుపులు హుండీలో నుంచి తీసినప్పుడు పరకామణి చేసేటప్పుడు, ఇప్పుడు ఉన్న జల్లెళ్లు చాలడం లేదని, క్రొత్తరకం జల్లెళ్లు ఏర్పాటుకు ఉత్తర్వు చేసినట్లు శ్రీవాసుదేవరావు తెలియజేశారు.

ఉప్పుల నిర్వహణలో కూడా ఆయా ఉప్పులు గురించి వివరాలతో సమాచారం, లెక్కలు తీసుకుని యాత్రికులకు సౌకర్యం వృద్ధి చేసే విషయంలో కూడా కృషి జరుగుతోందని ఆయన అన్నారు.

ఐక్యరాజ్యసమితిలో పని చేస్తున్న శ్రీ పి. వి. నరసింహన్ అమెరికా నుంచి ఆగస్టు 11వ తేదీన తిరుపతి వస్తారు. శ్రీ వాసుదేవరావు కూడా ఆ రోజు తిరుపతి వెడతారు.

అమెరికాలో భారతీయులు నిర్మిస్తున్న దేవాలయ నిర్మాణం అందుకు తిరుమల తిరుపతి దేవస్థానం అందజేసే సహాయం గురించి వారుఉభయులు అక్కడ చర్చిస్తారు.

గౌరవ మేజిస్ట్రేట్ల వ్యవస్థ కొనసాగింపునకు విజ్ఞప్తి

మద్రాసు, ఆగస్టు 6: నిన్న ఇక్కడ జరిగిన గౌరవ ప్రెసిడెన్సీ మేజిస్ట్రేట్ల వ్యవస్థ తత వార్షికోత్సవ సమావేశంలో పలువురు ప్రముఖ వ్యక్తులు ఈ వ్యవస్థ కొనసాగవలసిన ఆవశ్యకతను గురించి నొక్కి చెప్పారు. ఈ సభకు ప్రారంభోత్సవం చేసిన తమిళనాడు గవర్నరు శ్రీ కె. కె. షా విన్నవరూపే కేసుల పరిష్కారంలో స్థానిక వ్యక్తులు అయిన గౌరవ ఫేజిస్ట్రేట్లు సమర్థవంతంగా పనిచేయగలరని అన్నారు.

సభకు అధ్యక్షత వహించిన రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ కె. అన్‌బళగన్ అశ్లీల ప్రకటనల నివారణకు ప్రభుత్వానికి తోడ్పడవలసిందిగా మేజిస్ట్రేట్లకు విజ్ఞప్తి చేశారు. కేంద్ర మాజీ న్యాయమంత్రి శ్రీ సి.ఆన్. వట్టాభిరామన్ ఈ మేజిస్ట్రేట్ల వ్యవస్థ రద్దు సరి అయిన పని కాదని వాస్తవానికి ఈ వ్యవస్థను దేశంలో అన్ని ప్రాంతాలకు వ్యాపించ చేయటం ప్రజాస్వామ్యానికి దోహదం చేస్తుందని చెప్పారు.

రాష్ట్ర హరిజనమంత్రి శ్రీమతి సత్యవాణిముత్తు, మాజీ హైకోర్టు న్యాయమూర్తి శ్రీ టి. వెంకటాద్రి, పోలీసు కమీషనర్ శ్రీ కె. ఆర్. షెనాయ్‌గూడా ప్రసంగించారు.

మేజిస్ట్రేట్ల సంఘం అధ్యక్షుడు శ్రీ జి. వరదప్ప తన స్వాగతోపన్యాసంలో తమ సంఘం త్వరలో ప్రధానిని, ఇతర కేంద్ర మంత్రులను కలుసుకొని ఈ వ్యవస్థ కొనసాగింపునకు విజ్ఞప్తి చేయబోతున్నట్లు చెప్పారు.సంఘకార్యదర్శి శ్రీడి.కె. నందికేశ్వరన్ వందన సమర్పణ చేశారు.

మద్రాసు మార్కెట్

మద్రాసు, ఆగస్టు 6:

వెండి ధరలు

వెండి కిలో గ్రాం 702—00. వెండి చిల్లర ధర 10 గ్రాం 7—15. కలోర్ సిల్వర్ కిలో గ్రాం 690—00.

బంగారం ధరలు

14 క్యారట్ల బంగారము 1 గ్రాం చిల్లరగా 22—50. నగల బంగారము 22 క్యారట్ల 1 గ్రాం చిల్లరగా 36—00. 24 క్యారట్ల శుద్ధ బంగారము 10 గ్రాములు 377—00.

వేరుశనగ సూనె

100 కిలోగ్రాములకు టోకు ధర నామినల్ 780—00. అమ్మకంపన్ను అదనం. చిల్లర ధర కిలో 1 కి 8—60.

వేరుశనగ కాయలు

80 కిలోగ్రాంలు వేనవిరాపు పంట కొత్తవి 340—00.

ఆముదం

100 కిలోగ్రాంలు తిరువళ్ళూరు నామినల్ టోకుధర తెలుపరేదు. చిల్లర ధర 6.50 సిలం లోటస్ బ్రాండ్ 16.05 కిలోగ్రాం టిన్ను 1కి 108—00.

కొబ్బరి సూనె

కర్నూలు ఎం. ఎస్. మార్క్ టిన్ను 1కి 10—06 కిలోగ్రాం ఎం. 148 లు 150—00.

వేరుశనగ పిండి

69 కిలోగ్రాములు బస్తా డి. ఎస్. ఆయిల్ కేక్ క్వాలిటీ 104—00.

నువ్వుల సూనె

అగ్మార్క్ 17 కిలోగ్రాం 130—00 చిల్లర ధర కిలో 13. 8—50

చక్కెర

హోల్‌సేల్‌మార్కెట్ ధర 349లు 350—00

శాస్త్ర రంగంలో బడుగు దేశాలకు భారత్ సహాయం

—శ్రీ సుబ్రహ్మణ్యం సూచన

న్యూఢిల్లీ, ఆగస్టు 6: ఇప్పటికిగా ఇతర దేశాలనుండి శాస్త్ర, సాంకేతిక రంగాలలో సహాయం పొందుతున్న భారతదేశం ఇప్పుడు ఆఫ్రికా, ఆసియాలోని బడుగు దేశాలు ఈ రంగాలలో సహాయం చేయవలసివున్నదని పరిశ్రమల అభివృద్ధి శాఖ మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం చెప్పారు.

గడి ఆరేళ్ళ కాలంలో లఘు పరిశ్రమల రంగంలో దేశం సాధించిన అద్భుతప్రగతికి అభివృద్ధి చెందిన దేశాలు, ఇయ్యవ్యాసమితి అంతర్జాతీయ అభివృద్ధిసంస్థ (యునిడో) చేసిన సహాయం కారణమని శ్రీ సుబ్రహ్మణ్యం అన్నారు.

లఘుపరిశ్రమల అభివృద్ధి అధికారి శ్రీ పి. యల్. నరసిన్హ నగరి పేరుతో చేస్తున్న సందర్భంగా ఏర్పాటయిన సమావేశంలో శ్రీ సుబ్రహ్మణ్యం ప్రసంగించారు. ఈ సమావేశానికి దాదాపు 300 మంది విన్న పరిశ్రమల వారు హాజరైనారు.

'యునిడో' అధికారిగా టాంజానియాకు వెళ్ళబోతున్న శ్రీ నంజప్ప సేవలను, శ్రీ సుబ్రహ్మణ్యం ప్రశంసించారు.

శ్రీ నంజప్ప తన ఉపన్యాసంలో, గ్రామీణ ప్రాంతాలలో పరిశ్రమలను నెలకొల్పాలని సిందిగా లఘుపరిశ్రమదారులకు విజ్ఞప్తి చేశారు.

హైదరాబాద్ వెండి, బంగారం ధరలు

హైదరాబాద్, ఆగస్టు 6: హైదరాబాద్‌లో వెండిధర ఈ క్రిందివిధంగా వున్నది.

వెండి కిలో	రు. 670—00
పది గ్రాములు	రు. 6—80

Get Homoepathic & Biochemic Diplomas. Examination by post Prospectus free. OLD INDIAN MEDICAL COLLEGE, BARNALA(Pb.)

తప్పక చూడండి! విజయవాడ: బిసోదాల్లో 138 వ రోజు
ప్రతాప్ ఆర్ట్ ప్రొడక్షన్స్ తాత-మనవడు
నిర్మాత: కె. రాఘవ
కథ, మాటలు, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం: వాసరి నారాయణరావు
తారకరామంబిజోళ్ళ







అన్నవరం క్షేత్రంవద్ద 270 అ. ఎత్తు గోపుర నిర్మాణం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఆగస్టు 6: భారతదేశం అంతటిలో కూడా పెద్దదయిన 270 అ. ఎత్తుగల గోపురాన్ని అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణస్వామి క్షేత్రం మెట్లవద్ద నిర్మించడానికి అంచనాలు తయారవుతున్నవట. వీటికి రు. 10 లక్షలు వ్యయంకాగలదని రాష్ట్ర దేవాదాయ కమీషనరు శ్రీ కొండవల్లి వాసుదేవరావు తెలియజేశారు.

ప్రస్తుతం తిరువణ్ణామలైలో వున్న గోపురం దేశం మొత్తంలో ఎత్తయినది. దాని ఎత్తు 250 లు. ఆ గోపురాన్ని శ్రీకృష్ణదేవరాయలు నిర్మించారు.

అన్నవరం కొండమీద ఉన్న రామాలయం పునర్నిర్మాణానికి శ్రీ వాసుదేవరావు ఈ నెల 8న శంకుస్థాపన చేస్తారు. ఈ ఆలయానికి రు. 150 వేలు ఖర్చుతో రాజగోపురం నిర్మిస్తారు.

బొంబాయి, ఆగస్టు 6: యూనిట్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా, యూనిట్ ఒకటికి అమ్మకం, కొనుగోలు ధరలు ఇలాఉండగలవు: రు. 10—55, రు. 10—25.



దావణగేరె బట్టలు
Pushpanjali పుష్పాంజలి
Arthi వాష్-ఎన్-వేర్ 2 x 2 వాయిల్
Lavanya వాష్-ఎన్-వేర్ 2 x 2 పాప్లిన్
Shamila ఉలి పుల్ వాయిల్

Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, 6 & 7, Thambu Chetty Street, Madras—1.
Editor: S. Radhakrishna.

క్రీడారంగం

మెర్డెకా సెమి ఫైనల్లో బర్మా

కౌలాలంపూర్, ఆగస్టు 6: గత రాత్రి యిక్కడ మెర్డెకా ఫుట్‌బాల్ టోర్నమెంట్‌లో "బి" గ్రూపులో బర్మా, కువైట్‌ను 2—0 గోలులతో వోడించి సెమిఫైనలుకు చేరుకొన్నది.

ఇదే గ్రూపులో ఇంకొక మ్యాచిలో దక్షిణ వియత్నాం సింగపూర్‌పై 1—0 గోలులో గెలుపొందింది.

మొన్న మలేసియా భారత్‌ను 4—0 గోలులతో వోడించింది. భారత్‌కు ఇదే మొదటి వోటమి. విరామ సమయానికి మలేసియా ఒక్క గోలు ఆధిక్యతలో వుంది. 35,000 మంది ప్రేక్షకులు తిలకించిన ఈ ఆటలో మలేసియనులను ప్రేక్షకులు నిరసితంగా ప్రోత్సహిస్తూ నినాదాలు చేశారు. అసలే గాయాలతో చిక్కుకునపడివున్న భారతీయులు ఈ కేకలతో మరింత ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొనవలసి వచ్చింది.

డేవిస్‌కప్: రష్యాపై రుమేనియా గెలుపు

వియన్నా, ఆగస్టు 6: డేవిస్ కప్ టెన్నిస్ జరోపా మండలం "ఏ" గ్రూపు ఫైనలులో రుమేనియా, సోవియట్ రష్యాను 3—2 మ్యాచీలతో వోడించి వేసింది.

అమెరికా—చిలీ మ్యాచీలో గెలుపొందే జేశంతో రుమేనియా ఆడవలసివుంటుంది.

ఆమ్‌స్టర్ డామ్‌కు భారత హాకీజట్టు పయనం

బొంబాయి, ఆగస్టు 6: ఆమ్‌స్టర్ డామ్‌లో జరుగనున్న ప్రపంచ కప్ హాకీ టోర్నమెంట్‌లో పాల్గొనేందుకై 16 మంది సభ్యులకల భారత జట్టు నిన్న విమానంలో బయలుదేరి వెళ్ళింది.

జట్టుతోపాటు నాయకుడు శ్రీ జిమ్మీ నగర్వాలా, శిక్షకుడు ఆర్. ఎస్. జెంటిల్, జాతీయ క్రీడాసంస్థ ప్రవీణుడు శ్రీ జగ్మోహన్‌సింగ్. భారత హాకీ సమ్యా అధ్యక్షుడు శ్రీ గాన్‌స్లేవ్ కూడా వెళ్ళారు.

ఆటగాళ్ళు పేర్లివి:

ఫెడెరిక్ పెర్రైరా,చార్లెస్, మైకేల్ కిండో, బలదేవ్‌సింగ్, మూర్తిత్‌సింగ్, అజిత్‌పాల్ సింగ్, హర్మిక్‌సింగ్, వీరేంద్రసింగ్, భాస్కరన్, ఎమ్. పి. గణేశ్ (కెప్టెన్), గోవింద, అశోక్‌కుమార్, హరిచరణ్‌సింగ్, చాంద్ సింగ్, అజిత్‌సింగ్, ఫిలిప్స్.